# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




WITH UGADI GREETINGS

ఉగాది శుభాకాంక్షలు

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**MARCH 1991**

**Address Correction Requested**

Soon in Visakhapatnam!

# A property so exclusive you could compare it to a rare diamond!



తెలుగు వారి కోసం,
వారి అవసరార్థం,
ప్రత్యేకంగా, సంశోభితంగా
...  ....

**A perfect setting for gracious living.**
Located atop Krupa Hills at Waltair Uplands in Visakhapatnam, Seashells has created a perfect setting for gracious living.

Stepping out of your door at Seashells will be like stepping into the luxurious environs of a country club. Where you can enjoy splendid recreational facilities like swimming, tennis, jogging, gym work-outs and more.

**A choice of living units**
Seashells offers both Row Houses and Apartments with different areas and plans. A total of 204 living units are available. Most of the Apartments offer a breath-taking view of the sea.

**The living units: Architectural masterpieces.**
The living units will be functionally efficient and aesthetically pleasing.

The goal of the architects and builders of Seashells is to make it a landmark in Visakhapatnam and possibly in the country.

**Facilities:**
- Adequate guest car park.
- Service shops,laundromat, general grocery, vegetable and fruit stalls, flour mill,etc.
- Maintenance Workshop.
- Large party plot for religious and cultural functions.
- Club House.
- Swimming Pool.
- Children's Park.
- Tennis Court
- Jogging Track.
- Landscaped green pockets with sit-outs and walk-arounds.
- Dish Antenna.

For people who look for a rare diamond amongst the millions of real estate properties in the country, Seashells will be a valuable find.



# Seashells
## Atop Krupa Hills

- Fire safety and fire fighting facilities.
- Garbage chutes for waste disposal.
- Adequate water supply - Tubewell and Municipal water.
- Gymnasium.
- Creche.
- Ownership covered cark park
- Provision for Telecommunication system.

Promoters : **Ugesh & Madhav Builders Pvt. Ltd.**
Registered Office: 1. C Century Plaza, 560 - Anna Salai, Madras-600 018. Cable : KRUPA Phones : 457101, 457415, 457220 Fax : (91) 44-458354.
Vizag Office : No. 11-2-1, Waltair Uplands, Visakhapatnam-530 003. Cable : KRUPA Phone : 66264
Architects DESIGN PLANNING SERVICES, 51/A, Thakorebaug Flats Annexe,Navrangpura, Ahmedabad-380 009.
USA Office: Dr. Kidambi Raghunath, President, International Prod. & Tech. Exchange, Inc.
1 Wood Lake Drive, Piscataway, NJ 08854-5110, Phone: (908) 463-0876, Fax: (908) 463-0876.

ఆమె బొమ్మ.

పుత్తడి బొమ్మ.

స్వప్న సుషుప్తిలో అత్తవారింట అడుగు పెట్టింది.

భర్త సన్నిధిలో ఆర్నెల్ల జీవితం ఆడంబరంగా సాగిపోయింది. కష్టాలు తెలియలేదు. నష్టాలు జరగలేదు. ఆ తర్వాతే తెలిశాయి కష్టాలు, అరిష్టాలూ! కార్పిణ్యాలూ కార్పణ్యాలు!

సంవత్సరం తర్వాత అవి ఒంటిమీద బొబ్బలుగా తేలాయి! ఈసడింపులూ, నిరసనలూ!! గుండెలో రగులుతున్న మంటలు కడుపులో పెరుగుతున్న పసికందును దహించి వేస్తున్నాయి. నిస్సహాయురాలై పోయింది!

పెళ్ళికాకముందు ఎన్నో వార్తల్ని చదివింది - కట్నపిశాచి కోరల్లో చిక్కుకుని చితికిపోయిన అబలల గురించి! ఐనా కోరిన కట్నమిచ్చి పెళ్ళి చేసుకుంది. అందరి జీవితాలూ అలాగే తెల్లవారుతాయని ఆమె నమ్మలేదు. తన జీవితం రంగులమయం చేసుకోవాలని ఆశించింది. ఫలితం శూన్యం!

## క్రతువు




భర్త నిరాదరణ! అత్తమామల సామూహిక హింస! ఇంకా కట్నం తెమ్మని పుట్టినింటికి తరిమికొడుతున్నారు.

చితికిపోయిన తండ్రి జీవితం! వాయిదాపడ్డ చెల్లెలి పెళ్ళి! కుంటుపడ్డ తమ్ముడి చదువు!! గుండెల్ని పిండుతున్న పసివాడి ఆకలి...

సహనం అసహనంగా మారుతోంది! ఓర్పు ఓదార్పు నివ్వడం లేదు! జీవితం వెలుగులోంచి చీకటికి, బైటినుంచి బావిలోనికి...

చినిగిన స్వప్నపు తెరలు, బితుకు బితుకుమంటున్న బీటలు వారిన బతుకు గోడలు ఆమె గుండెను రాయి చేశాయి!

ఆమెలో పిరికితనం పారిపోయింది! చావుకు తావునివ్వలేదు! ప్రతిఘటించింది! ప్రళయకాళిలా ప్రభంజనం చేసింది! ఫలితంగా-

దుష్ట రాక్షస సంహారం జరిగింది!

అదే తెగింపు! అది ముగింపు!!

జనం ముక్కు మీద వేలేసుకోలేదు, గుండెల మీద వెయ్యేసుకున్నారు! ఇప్పుడు భర్తలు తమ భార్యల వైపు భయంగా చూస్తున్నారు.

అది నవ శకానికి నాంది!*

— మణిగోపాల్





WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj

The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372

While You Are in India Visit:




JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


## మమేకం

-గిరి నాగభూషణం

అగ్గిపెట్టెలో
పరుచుకున్న పుల్లల
ముఖాల నిండా
గడ్డకట్టిన బాధల భాస్వరాలు
చిచ్చులాగా
చీకటి [భూ]గోళాన్ని
అంటించడానికి
మిమ్మల్ని తగలెయ్యడానికి
అగ్గి పుల్లలతో
రెండువేళ్ళు కలుపుతున్నా-




## కడలి, కన్నీరు!

కన్నీరు, కడలి
రెండూ కూడా. రుచిలో 'ఉప్పన'
అవి రెచ్చిపోతే మాత్రం
ఇటు 'విప్లవం' అటు 'ఉప్పన !'

— పులిచేరి రామమోహనరావు

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి: 8 మార్చి 1991. సంచిక: 3



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah
(718) 720-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

పాఠకులకు ఉగాది శుభాకాంక్షలు. గత మూడు నెలలుగా జరుగుతున్న మారణహోమం గల్ఫ్ ప్రాంతంలో ఆగిపోయింది. మళ్ళీ మామూలు దిన చర్యలు ప్రారంభమయినాయి. ఈ సంచికలో కొత్త (??) రకమయిన కథలు ముఖ్యంగా స్త్రీ పరంగా వ్రాయబడ్డాయి. అనాదిగా వస్తున్న ఈ వ్యవహారాలు ఇంకా జరుగుతూనే వున్నాయి. మొన్ననే ఇండియాలో, ముఖ్యంగా మన ప్రాంతాలలో ఇంకా కట్నాలు వత్తిడిలు హెచ్చుగా వుంటున్నాయి. స్త్రీ ఎంత చదువుకున్నా, ఉద్యోగం వుండాలని, కట్నం ఎంతయిన్నారూ అడగడం సహజమవుతున్నది. ఈ పాపపంకిలం అమెరికాకు కూడా వ్యాపిస్తున్నదనడంలో సందేహం లేదేమో. ఈ పరిస్థితులకు అంతం ఎక్కడో? ఎప్పుడో!! ఇంకో సంఘటన కూడా జరుగుతున్నది. అమెరికా సంబంధమని కట్నం ఎక్కువ యిచ్చి పెళ్ళి చేయడం, ఇక్కడకు వచ్చిన తరువాత విడాకుల సంఖ్య జరగడం, కట్నానికి, కట్నం; పెళ్ళికి పెళ్ళి రద్దవడం జరుగుతూన్నది. ఈ విపరీతాలు జరగకుండా వుండవలెనంటే ముఖ్యంగా తల్లిదండ్రులలోనే మార్పు రావాలి. మీ అభిప్రాయాలు తెలుపుతారుగా.

ముందు తెలుగుజ్యోతిని మరింత వెలిగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి మీ చేయూతతో. ఇలాగే సంచికను ప్రత్యేక సంచికగా వెలువడించాలని అనుకొంటున్నాము. రచనలు పంపుతారుగా...

.....కి.ర...

**అట్టమీది బొమ్మ:**

వసంతాగమన వేళ
రాధాకృష్ణుల హేల

## విషయసూచిక


1. మా మాట ........ 4
2. క్రతువు .. కథ .... మణి గోపాల్ ........ 3
3. కవిత, కన్నీరు ... గేయం ... పులిచెర్ల రామమోహనరావు ... 3
4. మమేకం ... గేయం ... మణి నాగభూషణం ........ 3
5. ఉగాది కార్యక్రమం ........ 5
6. ఆత్మీయత ... కథ ... జి. సత్యం ........ 6
7. ప్రజోత్పత్తి ... వేమూరి వెంకటరామనాధం ... 7
8. సగటు మనుషులు .. కథ ... యర్నాగుల శ్రీనివాసులు ... 8
9. సత్యసాయి బాబా కథలు .. సేకరణ: వేణు ........ 8
10. 20 QUESTIONS ...... KURAO ........ 9
11. Question of the month ........ 9
12. Letter from Indian Consul ........ 10,12
13. ఉగాది .. గేయం .. వాడ్రేవు రమాదేవి ........ 11
14. పరిచితం ... గేయం .. దర్భశయనం శ్రీనివాసాచార్య ... 12
15. VISA INFORMATION ........ 13
16. సంత ... కథ ... యమ్. అన్నపూర్ణ ........ 15
17. విలువలు .. గేయం .. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ... 15
18. నామీద కంప్లైంట్ రాయరూ .. కథ .. పిప్పళ్ళ ........ 16,17
19. An Appeal for TJ FUND ........ 19
20. FROM THE PRESIDENT ........ 20
21. NEWS ........ 21
22. వివిధ దేశాల్లో ఉగాది వేడుకలు ........ 22
23. అన్నమయ్య కీర్తనలు ... ఓయస్ ........ 23
24. అమెరికాలో మన పర్వాలు .. వెంకటచలపతి మానికొండ .. 24
25. పోర్ట్రయిట్ .... కథ .... ఇల్లా ........ 25,26
26. ఘాటు హాస్యం ... శరాంసుతో ........ 26,27
27. త్యాగరాజు కీర్తన ........ 27
28. MATRIMONIAL ........ 29
29. ANSWERS TO 20 QUESTIONS ........ 31
30. అంకితం .. కథ ... బి. ఉమామహేశ్వరి ........ 33,34
31. తెలుగు రుబాయీలు ... శ్రీ [illegible] ........ 34
32. చిన్నచేపలు .... కథ .. [illegible] ........ 35,36
33. పాండవవందనం ... కథ ... మొదిగొండ కాముడి ........ 36,37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


****************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# TELUGU FINE ARTS SOCIETY

with pomp and pride celebrates

## PRAJOTHPATTHI UGADI DAY

**at Franklin High School, Hamilton St.**
**Franklin Twp. Somerset, New Jersey**

ON MARCH 23, 1991, Saturday, 5:00 pm

<u>Program</u>

5:00 - 6:30 PM - Dinner
6:30 - 7:00 PM - General Meeting
7:00 - 9:30 PM - Cultural Program

Panchanga Sravanam: Sri Chalapathi Sarma
Classical and Folk Dances: Adults & Children
Children's Play: Morris County Telugu School
Special Comedy Play:

" Endaro Bandhuvulu - Andarikee Vandanamulu"

WRITTEN BY JANDHYALA
DIRECTED BY A. SATHYANARAYANA
MUSIC BY K.V.R. CHARY
Participants:
Sriyuths Murukutla Rajagopal, Yerraguntla Raghunatha Rao, Ravinoothala Ramana Rao, Burra Nagendrudu, Eleswarapu Ramakrishna, Manikonda Venkata Chalapathi, Appajosyula Sathyanarayana, K.V.R. Chary; Srimathis Madduri Bala, Avatapalli Seetha and Kumari Avatapalli Srisudha

| Donation: | Adult | Child |
|---|---|---|
| Member: | $6.00 | $4.00 |
| Non-Member: | $8.00 | $6.00 |

For Information: (201) 334-4586, (718) 720-5632, (718) 956-9151, (201) 249-8468, (201) 888-9548

# తెలుగు కళా సమితి

ఉత్సాహంగా సమర్పించు

## ప్రజోత్పత్తి ఉగాది సంరంభం

ఫ్రాంక్లిన్ హై స్కూల్, హామిల్టన్ స్ట్రీట్, సమర్ సెట్
ఫ్రాంక్లిన్ టౌన్‌షిప్, న్యూజెర్సీ
మార్చి 23, 1991; శనివారం: 5:00 సా॥

<u>కార్యక్రమము</u>*

5:00 - 6:30 PM : విందు భోజనం
6:30 - 7:00 PM : సంఘ సమావేశము
7:00 - 8:00 PM : సాంస్కృతిక కార్యక్రమము.
1. పంచాంగ శ్రవణం : శ్రీ చలపతి శర్మ
2. శాస్త్రీయ, జానపద నృత్యములు: పెద్దలు, పిన్నలు
3. పిల్లల నాటిక: మారిస్ తెలుగు పాఠశాల

<u>విశేష హాస్య నాటిక</u>:

"ఎందరో బంధువులు - అందరికీ వందనములు"
రచన: జంధ్యాల; దర్శకత్వం: ఏ. సత్యనారాయణ
సంగీతం: కే.వి.ఆర్.చారి

<u>నటీనటవర్గం</u>: శ్రీయుతులు: మురుకుట్ల రాజగోపాల్, ఎర్రగుంట్ల రఘునాథరావు, రావినూతల రమణా రావు, బుర్రా నాగేంద్రుడు, ఏలేశ్వరపు రామకృష్ణ, మాణికొండ వెంకటా చలపతి, అప్పాజోస్యుల సత్యనారాయణ, కే.వి.ఆర్. చారి, శ్రీమతులు మద్దూరి బాల, అవటపల్లి సీత, మరియు కుమారి అవటపల్లి శ్రీసుధ.

| <u>విరాళం</u>: | <u>పెద్దలు</u> | <u>పిన్నలు</u> (12 సం॥ లోపు), |
|---|---|---|
| సభ్యులు : | $6:00 | $4.00 |
| ఇతరులు: | $8:00 | $6.00 |

<u>వివరములకు</u>: (201) 334-4586, (201) 249-8468 (718) 720-5632, (718) 956-9151, (201) 888-9548

**Directions to Franklin High School:**<u>FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*</u>

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Easton Av.) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza) right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd St. on right into Franklin High School Entrance.

****RT 18 N.** to George Street/Easton Av. Exit-Follow Easton Avenue, Bround Brook Signs - At light left turn on to Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd St. on right is Franklin High School Entrance.****RT. 18 S.** - After old Hoes Lane light on River Road (Rte. 18) right at next light into Franklin Blvd. At 4th light right into Hamilton St. 2nd right.

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. in Somerset towards business district. 1st light left into Hamilton St. 2nd St. on right.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++



# ఆత్మీయత

— జి. సత్యం

న్యూజెర్సీ కథల పోటీలో 150 రూ.లు గెలుచుకున్న రచన

ఆకాశం మబ్బు తీసుకొంటుందే కానీ - చినుకు పడటం లేదు. వెన్ను పైరు ఎండి పోతోంది. ఆఖరి తేదీ నీళ్ళు పోసేస్తే- కలో గంజో తాగొచ్చు. లేకుంటే ఏం తాగి బతుకుతాం...?' తనకు తాను చెప్పుకొన్నట్టు నాతో అన్నాడు మా నాయన.

ఆయన మాటల్లోని అర్థం నా కర్థమయి పోయింది. పొలానికి నీరు పోసేందుకు రమ్మని తెలియజేయడం ఆ మాటల్లోని పరమార్థం.

కష్టాన్ని నమ్ముకుని బ్రతికే వాళ్ళలో మా నాన్న మొదటి వాడు. తను కష్టం చేస్తూ... చేతనయినంత వరకూనన్ను చదివించాడు. చదువు పూర్తయి, పొలం పని చేతకాక, ఉద్యోగం రాక, ఎందుకూ పనికి రాకుండా పోతున్నానన్న దిగులు నాకన్నా మా నాయనకే ఎక్కువగా వుందని చెప్పాలి.

అహర్నిశలు పొలంలో చెమటోడ్చి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొంటూ... కుటుంబము లోని కష్టనష్టాలు తట్టుకొంటున్నాడంటే - ఆయన గుండె నిబ్బరానికి జోహార్లు అర్పించాలి. వృద్ధాప్యం మీద పడి మునపటి కష్టం చేయలేక పోయినా... ఈ పని చేయి అని ఆయన నన్ను పిలవలేదు ఇంతవరకూ...!

ఇంట్లో అమ్మా అన్నా...! "చదువు కొన్నావు. రేపు పెళ్ళి చేసుకొంటావు. ఉద్యోగం ఏమో రాక పోయె- కష్టం చేయటం చేతకాక పోయె - రేపు పెళ్ళానికి కాసిన్ని మల్లెపూలు తేవాలన్నా... ఎవర్ని దేబిరిస్తావు బిడ్డా...?" అంటూ తనకు తోచిన నీతి వాక్యాలు చెపుతోంది.

"రెక్కల కష్టం నమ్ముకుంటే - ఎక్కడయినా బతికేయొచ్చు. మన పని మనం చేసుకొంటే తప్పేముంది...? దొంగిలిస్తే తప్పు. వ్యభిచారం చేస్తే తప్పు. ఎవరికయినా ద్రోహం చేస్తే తప్పు. ఇతరుల సొమ్ముకి ఆశపడ్తే తప్పు. మనపని మనం చేసుకొంటే ఏం తప్పు?" ఎప్పుడూ పోరుతుంది.

ఆమె మాటల ధాటికి తట్టుకోలేక ఇంట్లో నుంచి వెళ్ళిపోతుంటాను. నేను ఆమె నుంచి తప్పుకొన్నా... ఆమె మాటల్లోని నిజం నన్ను వెంటాడుతూనే వుంటుంది.

నిజమే - ఆమె చెప్పినదాంట్లో తప్పేముంది...? ప్రతి ఒక్కరు చదువుకొంటున్నారు. చదువుకొన్న ప్రతి ఒక్కరూ... ఉద్యోగం కోసం ఎగబడుతున్నారు. ఎగబడిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కేటాయించాలంటే ప్రభుత్వం ఎక్కడికి వెళ్ళాలి...? ఆ విషయాన్ని విస్మరించి ప్రభుత్వాన్ని దుయ్యబట్టడం, చొక్కా నలగకుండా... క్రాపు చెదరకుండా... కాళ్ళాడించి డబ్బు సంపాయించాలని చూడడం ఏం న్యాయం...? ఆలోచిస్తూ వుంటాను.

"ప్రభుత్వం ప్రతి ఒక్కరూ చదువుకొని విజ్ఞానవంతులు కమ్మని కోరుకొంటుందే కానీ - చదువుకొన్న వారిని కష్టపడ వద్దని చెప్పటం లేదే - చదువు కొన్న వారే - తాము చదువుకొన్నాం... చదువుకొన్న తరువాత తామెందుకు కష్టపడాలి? అన్న ఆలోచనతో సోమరి పోతులయి పోతున్నార. అసలు కష్టంలో వున్నంత 'సుఖం' ఎక్కడ వుంది?" ఆలోచించాను.

పొలం పనికి తండ్రితో వెళ్ళటానికి నిశ్చయించుకొన్నాను. అదే మాట తండ్రితో అన్నప్పుడు ఆయన పైకి ఏమీ అనకపోయినా... లో లోపల మాత్రం బాధ పడ్డాడు. "వీడ్ని చదివించీ - కష్టపెడుతున్నానే" అన్న బాధ కాబోలు అది!

యంత్రాలు వచ్చిన తరువాత మనిషి శ్రమించడం చాలా వరకు తగ్గింది. మా పొలం పారుదలకు మాత్రం యంత్రాలు ఉపయోగించ కూడదు. అది మా ఊరు కట్టుబాటు. ఆ విషయం తెలియక మా నాన్నతో అన్నాను. "ఇంజన్ పెట్టుకొని పొలం తడుపుకోవడం మంచిది కదా... రాత్రింపగళ్ళు 'ఏతాం'తో కష్టపడడం ఎందుకని...?"

ఆయన చిన్నగా నవ్వాడు. "ఈ యంత్రాలు వచ్చే మనిషిని సోమరిపోతును చేస్తున్నాయిరా... మనిషి రోజంతా పడే కష్టం. యంత్రం అరగంటలో చేయవచ్చు. అయితే "వ్యవసాయదారులు ఈ యంత్రాల్ని నమ్ముకొంటే వారి నోట్లోకి తిండికి బదులు యంత్రాలు వదిలే పొగవెళుతుంది." మొదట వర్షాభావం వల్ల చెరువులో నీరు అంతంత మాత్రంగా వున్నాయి. ఈ సమయంలో "ఇంజన్ పెడితే నెల రోజులు వచ్చేనీరు, ఒక్క రోజులోనే అయిపోతాయి. మనిషి అప్పుచేసో... బదులు చేసో... తనను తాను తాకట్టు పెట్టో... ఆయిల్ రూపంలో డబ్బు ఖర్చు చేస్తే - ఆ తరువాత అతనికి మిగిలేది ఏమిటి?" ఆయన నెరిసిన వెంట్రుకల్లో అనుభవం అప్పుడు తెలిసింది నాకు.

మాట్లాడకుండా 'ఏతాం'తో నీళ్ళు పోయటానికి సిద్ధమయ్యాను.

'ఏతాం' తొక్కాలన్నా - అలవాటు లేదు. నీళ్ళు పోయాలన్నా చాతకావడం లేదు. అనుభవం వుంటేగా..." సర్కస్ చేసినట్లు వుంది!

చాలా సేపు తంటాలుపడిన తరువాత ఇక లాభం లేదనుకొని, 'బానకడవకి' తాడుకట్టి, 'లాగుడు బాన' రూపంలో నీళ్ళపోత పోద్దామని నిశ్చయించుకొన్నాం.

'లాగుడు బాన' అంటే తాడు పట్టుకొని ఒకరు లాగుతుంటే - ఇంకొకరు నీళ్ళు పోయటం అన్న మాట. ఇలా చేయటం, లాగే వారికి తేలికే కానీ... పోసే వారికి కాసేపటికి 'నడుం నొప్పి' పుట్టుకొస్తుంది. ఆ నడుం నొప్పి లేకుండా వుండటానికీ, లోగా వున్న నీరు బైట తోడటానికీ వీలుగా... 'రైతు సైంటిస్టులు' 'ఏతాం' తయారుజేశారు. అది తొక్కడం నాకు చేత కాకపోయె!

రెండు రోజులు అలాగే కష్టపడ్డాం. కష్టంలో సుఖం అప్పుడు తెలిసొచ్చింది నాకు. నాకెక్కువ కష్టం లేకుండానే మా నాన్న కష్టపడుతున్నా... ఆ చిరుకష్టానికి కడుపు నిండా తిండి తినడం, కంటి నిండా నిద్రపోవడం 'ఆయి' అనిపించింది నాకు.

ఇక ఒక్కరోజు కష్టపడితే మా పొలం అంతా తడిసి పోతుంది. కొత్తగా నీళ్ళలో వుండడం మూలాన శరీరంలో నెమ్ము చేరి 'జ్వరం' వచ్చినట్లుగా వుంది.

ఆ విషయం చెపితే మా నాన్న పొలం వద్దకు వద్దంటాడని... చెప్పకుండానే ఆయనతో పాటు వెళ్ళాను.

మామూలు పద్ధతిలోనే తాడు లాగుతున్నాను. మా నాన్న 'బాన' పోస్తున్నాడు. నాకు కష్టం లేకుండానే మా నాన్నే నీళ్ళల్లోంచి బానను లేపుకుని నీళ్ళొంచుతున్నాడు. నాకప్పుడో విషయం అర్థమయింది. "కష్టపడే వారికి ఇతరుల కష్టం తెలుస్తుంది. అంతేకాదు కష్టపడే వాడు ఇతరులని కష్టపెట్టాలని చూడడు." నేను అలిసొనని మా నాన్న తెలుసుకొని నాకు కష్టం లేకుండా చూస్తున్నాడు.

వంట్లో జ్వరం మూలానా సూర్యుని ప్రతాపానికీ నేను తాళలేక పోతున్నాను. ఎలాగో ఓర్చుకుని బానను లాగుతున్నాను. ఇక వంద కడవలకి 'కయ్య' పారుతుంది. అనగా... నా కళ్ళు తిరిగాయి. చేతులలో తాడు వదిలేసాను.

నేను తాడు వదిలేయడంతో... మా నాన్న వెల్లకిల్లా నీళ్ళలో పడిపోయాడు. నేనూ కాలువలో పడిపోయాను.

నా కంత దెబ్బతగల్లేదు. మా నాన్నకి గట్టి దెబ్బే తగిలింది. ఊపిరి తిత్తులలో నీళ్ళు కూడా చేరాయి. అవేమీ ఆయన పట్టించుకోలేదు. "ఏరా దెబ్బ తగిలిందా...?" అంటూ నన్ను స్పర్శించాడు.

ఆయన స్పర్శ నన్ను ఉలిక్కి పడేట్టు చేసింది. కారణం ఆయన వళ్ళు కాలిపోతూ వుంది. అంత జ్వరంతో... ఆయన నాకు కష్టం తెలియకుండా... కష్టంలో సుఖం వెతుక్కొంటూ... బ్రతకటానికి ఇన్ని తిండి గింజల కోసం శ్రమిస్తున్నాడంటే - నా కళ్ళు చెమ్మగిల్లాయి. ఆయన 'ఆత్మీయత'కి నేను మూగబోయాను. ●

# ప్రజోత్పత్తి

– వేమూరి వేంకటరామనాథం, PISCATAWAY, NJ.

నీ పేరె ప్రజోత్పత్తిగ
దా పాపల కనుల నాస లందము లొల్కన్
మా ప్రజమిని నర్తిశలను
ప్రాపుల నుత్పత్తి చేయవా సౌఖ్యముకై.

ఓలి సుందర లలితాధర
గత కమ్ర మరంద బిందు కంజ విలాసో
ద్ధత పదయుగ మంజీర
ప్రతి ధ్వని ప్రమద మొప్ప రమ్మా దరికిన్.

సూటిగ వెలిగింపుము మా
బాటలలో ప్రణవకాంతి ప్రమిదులవలె, మా
పాటల కనుగుణముగ గతి
మీటెదవా విశ్వవీణ మృదుమధురముగా.

ప్రమదము నకు దూరతగ సం
భ్రమమున నీ యక్క ప్రతిమ పంచిన విత్తుల్
కమచెను లోకుల తాప
ప్రమాద బడబాగ్నిలో వివర్ణము లగుచున్.

అందము లొల్కు చివురు క్రొ
త్తందనముల మెఱుపులుప్ప తళుకుల నేదో
చిందిన నెత్తురు చారిక
కందుము కోసలందు, నీవు కంటివె తల్లీ.

ఆది ప్రకృతికి ధర్మమునకు
నెదురు విజృంభించు నరుని వృజినమ్ము నకై
యదరిన భూసతి జార్చిన
హృదయాశ్రు కణమ్ము నీవె యుంగన్ గలవా?

కాలము మారినదో; కలి
కాలాంతము చేరువయ్యె నాజోలు; వడిన్
పోలిన గ్రహ గమనములో
నేలోపము కల్గె బ్రహ్మ యెఱుగని రీతిన్.

కలి పురుషుని యంశముగా
లలిత గమన చలిత చరణ లాస్యారుచిలో
ఇలను ఖగోళాంగన పై
వెలయు ప్రజోత్పత్తి దీని వివరము చెప్పుమా.

పులకించు తలపుటలలన్
కులుకంచు నెదురీత నీదుకోమల హృదయ
మ్ములలో చిన్నాత్రముగా
ఫలసిద్ధి శుభమ్ము గూర్చవా మాతల్లీ.

శ్రేయోభిలాషలు తృణ
ప్రాయముగా నైన పందవలె; మతి దౌర్బ
ల్యాయత్త చిత్తముల నా
ప్యాయత చిగురించవలె భవన్నాధురిలో.

మా వెనుకటి కృతులకు
భావిని చేకూరు కర్మఫలములకున్ నీ
వే వర్తమాన సేతువు,
మా విధి దర్పణము నీ క్షమాన్విత కృపకున్.

ప్రతి యేడు నాకటె, మేరను,
గతి; నైన ప్రసన్నతా వికాసములో నా
శ్రిత రక్షణా దక్షతలో
అతుల్యములు నీ ఔదార్య హావ స్ఫూర్తుల్.

అరుదెంచెను చనుదెంచెను
ముల్లోక ప్రజోత్పత్తి యన్న మాదిరివల, దే
మరక ధరాతలమంతయు
సిరి శాంతి సుఖమ్ము తృప్తి చిలుకను తల్లీ.

శుకపికముల కలకంఠము
లకలుషిత ప్రసవ నిచయ హారమ్ములు, కో
రకముల దాగిన హాసము
ప్రకృతియె యాహ్వాన రంగ భంగిమ దాల్చెన్.

(సప్తదశాబ్దాలు చూపిన శ్రీరామనాథంగారు
గత 14 సంవత్సరాలుగా మనకు శుభ
ఉగాది ఆశీర్వచనాలు ప్రసాదిస్తున్నారు.)


## The Fastest Way For Your Savings To Grow...

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# సగటు మనుషులు

"పక్కింట్లోంచి ఆ అమ్మాయి పెట్టే కేకలు వినిపిస్తున్నాయా?" అడిగాడు ఆనందరావ్ భార్య శాంతను.

"ఆ! వినిపిస్తున్నాయ్, రోజూ వుండేదేగా — కట్నం తక్కువిచ్చారని ఆ అమ్మాయిని హింసిస్తూ వుంటారు."

"ఆ! కేకలు రోజూ లేవు శాంతా! ప్రాణ భీతితో అరచినట్లుగా వుంది. కొంపదీసి ఆ అమ్మాయిని చంపేస్తున్నారేమో?"

"అబ్బబ్బ! మీరు మాట్లాడకుండా పడుకోండి. ప్రతి చిన్న విషయం మీకు భూతద్దంలో చూసినట్లుగా పెద్దదిగా కన్పిస్తుంది. ఈరోజు దాని మొగుడు ఎక్కువ త్రాగొచ్చుంటాడు. అందుకే ఎక్కువగా కొడ్తుంటాడు పడుకో" అంటూ భర్త తలను తన గుండెల్లోకి పొదువుకుని భర్త చేతిని తన మీద వేసుకుంది.

వున్నట్టుండి ఏదో గుర్తు కొచ్చినట్టుగా వెనక్కి తిరిగి చూసింది శాంత. ఈ గోడవకు ప్రక్కనే మంచం మీద పడుకున్న కూతురు కొడుకు లేచారేమోనని.

కానీ ఈ అరుపులు, కేకలు తమకేం వినపడనట్లుగా హాయిగా నిద్రపోతున్నారు ఆ చిన్నారులు.

ఒక్కసారిగా కేకలు ఆగిపోయాయి. ఇక ఏడ్పు, వెక్కిళ్ళు విన్పడ్తాయనుకున్నారు. అది రోజూ మామూలే వాళ్ళకు. అతను కొడుతున్నప్పుడు ఆమె బాధలకు తట్టుకోలేక కేకలు పెట్టడం, అతను కొట్టీ కొట్టీ విసుగొచ్చి ఆపేస్తే, ఆమె కేకలు ఆగిపోయి వెక్కిళ్ళు వినపడాలి.

కానీ, ఇప్పుడు ఆ ఏడ్పూ వెక్కిళ్ళూ వినబడడం లేదు. కొంపదీసి నిజంగానే చంపేశారేమో? ఆ అమ్మాయి అత్తమామలు కూడా అలాంటి వాళ్ళే. కొడుకు రాత్రి తాగొచ్చి కొడ్తే, వీళ్ళు పగలు ప్రతి పనిలో వేలెత్తి చూపించి, తిట్టి, కొట్టి, హింసించేవారు. ఆ అమ్మాయంటే ఆ ఇంట్లో ఎవ్వరికీ ఇష్టం లేదు. కట్నం తక్కువ తెచ్చిందన్న కక్షతో ఆమెను రోజూ సాధించేవారు.

శాంత అన్యమనస్కంగా పరుపుమీద అటూ ఇటూ కదల సాగింది. ఇంక వుండబట్టలేక భర్తతో అంది.

"లేచి పెరట్లోనుండి చూడండి ఏం జరుగుతుందో."

ఆనందరావ్ లేచి పెరట్లోకి వచ్చాడు. వాళ్ళ ఇంటికి ఈ ఇంటికి చిన్న పిట్టగోడ అడ్డం — అంతే.

ఠక్కున ఆ ఇంట్లోని లైట్లు ఆరిపోయాయి. ఆనందరావ్ ఆశ్చర్యంగా ఇంకాస్త ముందుకు పిట్ట గోడ నానుకుని చీకట్లోకి కళ్ళు చిట్లించి చూడనారంభించాడు.

నిశ్శబ్దంగావున్న ఆ చీకటి ఇంట్లో నుంచి చిన్నగా లో గొంతుకతో మాటలు విన్పించాయి. "అబ్బ చచ్చింది శనిది ఇప్పుడెలా?" అది ఆడ గొంతు. మరొక మగగొంతు విన్పించింది. "చస్తే చచ్చింది పీడ విరగడయ్యింది. రేప్రొద్దున ఉరేసుకు చచ్చిందని నలుగురికీ చెబితే సరి. మనమేం దాన్ని కావాలని చంపలేదుకదా? పొరపాట్న తగలకూడని చోట దెబ్బ తగిలి చచ్చింది"

ఆనందరావ్‌కు ముచ్చెమటలు పోశాయి. అతనికి చాలా భయం వేసింది. జీవితంలో అతను ఎప్పుడూ అంతగా భయపడలేదు. అది హత్య అని ఇప్పుడు తనకు తెలిసింది. ఇప్పుడు తనేం చెయ్యాలి?

హఠాత్తుగా అతని భుజంమీద చల్లగా తాకిందో హస్తం. కెవ్వున కేక వెయ్యబోయాడు. గబాలున అతని నోరు మూసి అతన్ని లోనికి తీసుకొచ్చింది శాంత.

ఆవిడ కూడా చాలా భయపడిపోయింది. కాస్త ధైర్యస్తురాలు కాబట్టే చకచక ఆలోచించ సాగింది. ఇప్పుడు తామేం చెయ్యాలి. వెళ్లి ఎవర్నన్నా లేపి ఈ

— యర్నాగు శ్రీనివాసులు

విషయం చెప్పాలా? లేక పోలీసులకు రిపోర్ట్ చెయ్యాలా? ఎవర్నన్నా లేపినా, పోలీసులకు తెల్పినా లేనిపోని సమస్యలు, గొడవలు. ప్రక్కవాళ్ళతో శత్రుత్వం ఏర్పడుతుంది. కక్షతో వాళ్ళు తమనేమైనా చేస్తే? ఆ పిల్ల తమకేం చుట్టం కాదు కదా? ఆ పిల్ల ఛస్తే తమకేంటి?



లేనిపోని సమస్యలు నెత్తిన వేసుకోవడం దేనికి?

ఒక నిశ్చయానికి వచ్చినట్టుగా లేచి బట్టలు బ్యాగ్‌లో సర్దసాగింది శాంత. ఆశ్చర్యంగా ఆమెను చూశాడు ఆనందరావ్. బట్టలు సర్దుతూ తన వంక చూస్తున్న భర్తతో అంది.

"ఈ రాత్రి మనం ఇక్కడలేం. మనం సాయంత్రమే ఇల్లు తాళంవేసి యాదగిరి గుట్ట వెళ్ళాం. రేప్రొద్దున పోలీసులు వచ్చి అడిగినా ఇదే చెప్పాలి తెల్సిందా?" అని బట్టలను సర్ది, పిల్లలను లేపి, ఇంటికి తాళంవేసి బయటకు వచ్చారు.

తెల్లవారిన తరువాత గుట్టనుండి తిరిగొస్తుంటే తమ ఇంటి దగ్గర మనుషులు గుమిగూడి వున్నారు. మూడు, నాలుగు కాకీ టోపీలు కూడా కన్పించాయి.

వచ్చి ఇంటి తాళం తీస్తుంటే, ఒక కాకీ టోపీ వచ్చి అడిగింది. "ఈ ఇంట్లో వుండేది మీరేనా? ఇంత ప్రొద్దున్నే ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు."

పోలీసు వంక తెల్లముఖం వేసుకుని చూశాడు ఆనందరావ్. ఇక ఆయన చెప్పలేడని తనే ధైర్యంచేసి చెప్పింది శాంత.

"నిన్న సాయంత్రం మేం ఇంటికి తాళం వేసి గుట్ట కెళ్ళాం. ఇప్పుడు తిరిగొస్తున్నాం. మాకేం తెలియదు ఇంతకీ ఏం జరిగింది?"

"ప్రక్కింట్లో ఓ

అని చెప్పి వెళ్ళి పోయాడు

'అలాగా' అని ఓ జాలి చూపు చూసి లోనికి వెళ్ళింది శాంత.

---

శ్రీ సత్యసాయి బాబా చిన్నకథలు: సేకరణ: వేణు 

## 1. భగవంతుడు - సర్వవ్యాపకత్వము

ఉద్దాలక మహర్షి కుమారుడు శ్వేతకేతు. ఒక దినము కుమారుని ఈ విధంగా ప్రశ్నించాడు తండ్రి. "కుమారా! నీ చిన్ని దినములు పరతత్వము బ్రహ్మజ్ఞానము అను విషయములను గురించి అధ్యయనం చేసావు కదా. ఈ భగవంతుడు ఎక్కడ వున్నాడు!" అని అడిగాడు. వారిద్దరికి ఈ విధంగా సంభాషణ సాగింది.

**శ్వేతకేతు:** భగవంతుడు సర్వాంతర్యామి అని మా గురువుగారు బోధించారు.

**ఉద్దాలకుడు:** కుమారా! సర్వ వ్యాపకత్వము అంటే ఏమిటో తెలుసునా!

**శ్వేతకేతు:** తెలియదు.

**ఉద్దాలకుడు:** కుమారా! నీవు లోపలికి వెళ్ళి ఒక పాత్రలో నీరు, కొంచెము ఉప్పు తీసుకుని రా.

శ్వేతకేతు తండ్రి చెప్పినట్లు చేసాడు.

**ఉద్దాలకుడు:** కుమారా! ఉప్పును ఆ నీటిలో బాగా కలుపు నోట్లో వేసుకొని చూడు.

**శ్వేతకేతు:** ఉప్పగ వుంది నాన్నా.

**ఉద్దాలకుడు:** పాత్రలో చేయిపెట్టి ఉప్పు చేతికి చిక్కుతుందేమో చూడు.

శ్వేతకేతు ఆ విధంగా చేసాడు.

**శ్వేతకేతు:** ఉప్పు నీటిలో కరిగిపోయింది నాన్నా చిక్కదు.

**ఉద్దాలకుడు:** నీ కెట్లా తెలిసింది?

**శ్వేతకేతు:** పాత్రలోని నీటిని రుచి చూచాను కదా.

**ఉద్దాలకుడు:** మంచిది. నీవు అనుభవపూర్వంగా ఉప్పు నీటిలో కలిసిపోయిందని తెలుసుకున్నావు. అదే విధంగా భగవంతుడు ఈ సృష్టిలో లీనమై వున్నాడు. ఆ సత్యమును అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. ఇదే నీవు ఇకమీదట చేయవలసినది.

E IN

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH



In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and answers on one subject every month. This month's subject is : HORSES. The horse, one of the most domisticated and costliest animals, is an ungulate (hoofed mammal); has been known to have genetically evolved from eohippus, which lived in many parts of the world some 50 million years ago. And now ....

1. How are the horses classified ?
2. How are the horses measured ?
3. What is horsepower ?
4. What is the average life span of a horse? What is the gestation time?
5. Which are the tallest/shortest/heaviest horses ever known ?
6. How many teeth does a horse have?
7. What is so special about horse's eyes?
8. Are there any 'real' wild horses ?
9. When were horses first domisticated ?
10. What are mustangs and where do we find them ?
11. Horsemeat : Which country uses it a lot and which one prohibits it ?
12. How do you determine the age and health of a horse?
13. Why do horses break front ankles more often than back ankles?
14. Are there any blue horses?
15. What is so special about Arabian horse ?
16. What are Clydesdales famous for ?
17. When did horse-racing start ?
18. What constitutes 'Triple Crown' in horse-racing ? Name a few winners.
19. Which one of the three is the oldest in 'Triple Crown' racing?
20. Which is the longest (track wise) horse race and where is it?

Answers on page...

---

**Answer to February 1991's Question of the Month .... KVR**

**Q: Which is the largest uncut diamond in the world?**

**A: Discovered in July 1986 by a worker in the Premier Mine, near Pretoria, the 599 carats perfect blue-white, egg-shaped diamond, was named Centenary Diamond in honor of De Beers Company, (Kimberley, South Africa) 100th year of operation. It was cut and the 350 carat "Big Rock" was sold in 1988 for $30 Millions.**

**March 1991 Question of the month .......... KVR**

**Q: Amongst all mammals/primates which one has the most nutritious milk? (Answer in next month's issue)**


# SKYLINE

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven




Open For Dinner 7 Days
• • • • •
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
• • • • •
We Arrange For Private Parties, Birthdays, Weddings
• • • • •
Full-Service On & Off-Premise Catering
• • • • •
Parties & Corporate Functions - All Occasions
• • • • •
Complete Take-Out Service

## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

*It was heartening to know that our Consulate has come forward with lots of information on its activities. One behalf of TFAS, I thank Honble Mr. Trehan for his help. We hope that this information is helpful to every one of you.*

S.M.Trehan
Consul
(Consular, Passport & Visa)
टेलीफोन : २१२-८७९-७८००
TELEPHONE: 212-879-7800

तार का पता : "कोन्जेन्डिया"
CABLE ADDRESS: "CONGENDIA"
TELEX: 175504 CGI NYK
968691 CGI NYK
FAX: (212) 861-3788

भारत का प्रधान कौंसलावास
३ पूर्व ६४वीं मार्ग
न्यूयार्क २१, एन० वाइ०
CONSULATE GENERAL OF INDIA
3 EAST 64th STREET
NEW YORK, N.Y. 10021-7097

IN REPLY PLEASE QUOTE:

NYCG/PV/401/1/91 Feb.7,1991

Dear Mr. Raghunath,

This is with reference to our conversation at the Republic Day Reception regarding our Consular services.

2. As I mentioned to you, under the able guidance of our Consul General and with active cooperation of the Indian Community, we have considerably streamlined our Consular, Passport and Visa Services. We have recently taken several measures to improve the functioning of our Consular Division. Encouraged by the favourable public response,we intend to carry on the process of liberalisation and simplification of our passport and visa procedures.

3. As desired by you, I give below a brief summary of steps taken by us to improve the functioning of our Passport and Visa Division :-

- The number of Passport and Visa counters has been increased from two to eight.
- Two interview counters have been opened separately.
- To avoid confusion and to give prompt service, Passport & Visa Halls have been separated.
- A service window remains open throughout the day to provide any Emergency/Passport/Visa service. Emergency services are provided even on holidays and weekends from 11 a.m. to 2 p.m.
- Procedures and rates of fees are prominently displayed on Notice Boards in the Consular hall. Additional information could be obtained from the information desk in the visa hall.
- Facilities and conveniences in the waiting areas have been improved considerably.
- Since August 1990, new passports are issued for a validity of ten years, as against five years before.
- Visa fee has been reduced to $7.00 for U.S. passport holders. No visa fee is charged of senior citizens above 65 years of age.
- Multiple entry visas valid for five years are liberally granted to persons of Indian origin.
- With the exception of duplicate Passports, all other Passport, Consular and Visa services are rendered the same day. The Consulate handles as many as 400 documents every day in a matter of only 4 hours.
- Notices have been placed frequently in "India Abroad" and "News India" explaining briefly our procedures and time schedule for the benefit of members of Indian community (copies attached).
- Appeals have been made in the press for cooperation of the Indian Community in not reporting too many cases of lost passports as it severely strains our Consular services (copies attached).

4. We would welcome any suggestion from you to improve our functioning further.

# ఉగాది

చైత్ర ప్రభాత పవనాలలో వెలసిందొక పారిజాతం
వెలుగుల పూలు వెలార్చుతూ నిల్చింది విరి తోటలో
పరిమళాల గుబాళింపులు పరుచుకుంటున్నాయి పరిసరాల్లో
కిసలయాలను కొరుకుతూ కిలకిల్లాడుతున్నాయి శుక పిక శారికలు
చెరకు వింటి విలుకాడు ఏతెంచుతున్నాడు చైత్ర రథారూఢుడై

తలలూపుతూ పులకితాలైన నునులేత రెమ్మలు
తెలుపుతున్నాయి వింటి వేలుపు ఆగమనానికి హర్షామోదాలు
పూపిందెలతో భారంగా నిల్చున్నవి మహీరుహాలు

భాను కిరణ ప్రభాభాసమైన ఈ ఉషస్సు
ఉషోదయంతోనే నిలుస్తే ఎంత బాగుండును?
కానీ-
క్రౌర్యంగా నిప్పుకణాలను ప్రజ్వలింపజేస్తూ ఏతెంచాడు ఇనుడు
రవి తేజస్సు కోర్చలేక వేడెక్కాయి నిశ్చలమైన నా ఆలోచనలు
పుట్టుట గిట్టుట కొరకేనా?
ఈ కాలాంబుధిలో-
చేస్తున్నాడెన్నో చిత్తశుద్ధి లేని బోధలు ప్రతీవాడు

ఓట్ల కోసం పాట్లుపడి నాయకుడయి
ప్రజాసేవకై ప్రభవించానంటూ- మైకు మత్తులో
చేసే వాగ్దానాలను నీవైనా వినవయ్యా ఓ విభవా!
మతం మత్తులో కొందరూగుతుంటే
మాండ్రెక్స్ మత్తులో జోగుతున్న మరి కొందర్ని చూస్తూ
నువ్వు మాత్రం పడకయ్యా ఈ మందుల మత్తులో!

కత్తితో కసుక్కున పొడిచాడు
రివాల్వర్ సూటిగా గురిపెట్టాడు
అబ్బా! నెత్తుటి ఎర్రదనంతో నిండింది రసధుని!
చలి చెలమలకై వేసారే వెర్రి సాహితీ పిపాసికి
నీవైనా చెలమల తీరం చూపగలవా ఓ ప్రజోత్పత్తీ!

శాంతి శాంతంటూ ఆహ్వానిస్తున్నారు అణుబాంబులను
జనారణ్యాన్ని సైకతారణ్యంగా మార్చే యుద్ధోన్మాదాన్ని
శాంతింప జేస్తారా ప్రజోత్పత్తీ!
వచ్చారు నీ అన్నలు అరవై మంది
వెళ్ళాడు నీ చిన్న అన్న
నైతిక విలువల్ని వ్యత్యస్తం చేసి వెళ్ళారు
మానవతను నీవైనా మన్నిస్తావనీ,
ధర్మదేవతకు ధైర్య స్థైర్యాలిస్తావనే
ఆశలనంతగా పల్లవిస్తున్నాయి మాలో!
జారిపోతున్నాడు ఇనుడు పశ్చిమంగా!
అంతరిస్తున్నాయి సంజ కెంజాయలు!
పున్నమి జాబిల్లి పిలుస్తోంది
స్మృతి మందిరాన గతించాయి వెలుగునీడల వసంతాలెన్నో?
ఎన్నెన్ని ప్రోగుచేసి చెప్పగలను?
అయినా ఆగమ వసంతానికిదే శుభాహ్వానం!
రమ్ము! రమ్మోయి ప్రజోత్పత్తీ!
జగజ్జన కళ్యాణ గుణ ప్రజోత్పత్తీ!

— వాడ్రేవు రమాదేవి

*(సమకాలీన పరిస్థితులను దృష్టిలో నుంచుకొని కొన్ని మార్పులతో, రచయిత్రికి, ఆంధ్రజ్యోతి సంపాదకులకు ప్రణామములతో (వే.ర).*

5. For the information of the Indian Community, we must emphasise that the Consulate General of India, New York, is the only office in the world which carries as much rush as of delivering about 300 visas and 100 passports in a matter of just three hours every day. This office also remains open on weekends and holidays from 11 a.m. to 2 p.m. to provide Consular services to the Indian Community in emergencies

6. We forward herewith a few copies of various application forms for our Passport, Visa and Consular services. Instructions for filing these applications are printed on the reverse of the form. We would be happy to provide copies of these forms in bulk, free of cost to any Indian organisation, stores or restaurants on request for liberal distribution to the members of Indian Community. These forms can be freely photocopied, cyclostyled or duplicated in any way by the applicants and are acceptable to us for Consular services.

7. We have no objection to the contents of this letter and/or its enclosures being published in your magazine "Telugu Jyoti", as desired by you.

With regards,

Yours sincerely,

Mr. Kidambi Ragunath,
" Editor ",
"Telugu Jyoti",
Piscataway,
New Jersey.

S.M.Trehan
( S.M.TREHAN )

# పరిచితం

ఎదురు పడకపోతేనేం?
ముఖక్షేత్ర సందర్శనం కాకపోతేనేం?
జీవితం ప్రాణవాయువై
ఎడాపెడా వీస్తూ వుంటే
పరిమళ సంకేతాల్ని పంపుతూ వుంటే
మనిషిని చూసినట్లే వుంటుంది
పరిచయమైనట్లే వుంటుంది
జీవితం చావని పాట అయినపుడు
నాటే నాటగానే మొలకెత్తే అక్షరమైనపుడు
సునిశితంగా సున్నితంగా
గుండె లోతట్టు పొరల్ని తాకే చిత్రమైనపుడు
స్వచ్ఛంగా ఉదయపు నిజాయితీలా జాలువారే
సజీవ భావనా సంగీతమైనపుడు
ప్రత్యేకంగా మనిషి పరిచయమెందుకు?

— దర్భశయనం శ్రీనివాసాచార్య

JAN 24, 1991

## కోడిగుడ్ల ధరలు

నెక్:

| | |
|---|---|
| * విజయవాడ | 70-00 |
| * గోదావరి | 70-00 |
| * విశాఖపట్నం | 72-00 |
| * హైదరాబాద్ | 70 |

ఎపెక్:

| | |
|---|---|
| * డీస్లైటర్ | 70-00 |
| * రెడ్ | 72-00 |
| * డీప్ రెడ్ | 72-00 |
| * కేజెస్ | 70-50 |

## వెండి-బంగారం

### బొంబాయి

| | ప్రారంభం | ముగింపు |
|---|---|---|
| బంగారం (10 గ్రా) | 3740 | 3763 |
| స్టాండర్ట్ మింట్ | 3428 | 3449 |
| వెండి కిలో(999) | 6845 | 6823 |

### మద్రాసు

| | |
|---|---|
| స్టాండర్డ్ బంగారం (10 గ్రా) | 3850 |
| 22 క్యారెట్లు(1 గ్రా) | 364 |
| వెండి (కిలో) | 7070 |
| రిటైల్ (10 గ్రా) | 72-00 |

### విజయవాడ

| | |
|---|---|
| స్టాండర్డ్ బంగారం 10 గ్రా | 3720-00 |
| 22 క్యారెట్లు 1 గ్రా | 360-00 |
| వెండి కిలో | 6900-00 |

## ధరవరలు

విజయవాడ మార్కెట్‌లో బుధవారం నాడు వివిధ నిత్యావసర వస్తువుల రిటైల్ ధరలు

### బియ్యం

| | | |
|---|---|---|
| స్వర్ణమసూరి | ... | 4-50/4-80 |
| నంబర్లు | ... | 7-00/7-20 |
| మసూరి | ... | 6-00/6-20 |
| బంగారుతీగలు | ... | 7-00 |

### నూనెలు

| | | |
|---|---|---|
| శనగ నూనె | ... | 34-50 |
| నువ్వులనూనె | ... | 41-00 |
| కొబ్బరినూనె | ... | 46-00 |
| వనస్పతి | ... | 41-00 |
| పప్పునూనె | ... | 46-00 |
| రిఫైన్డ్ ఆయిల్ | ... | 45-00 |

### పప్పులు, ఇతరములు

| | | |
|---|---|---|
| కందిపప్పు | ... | 14-30 |
| పచ్చిశనగపప్పు | ... | 11-00 |
| వేయించిన శనగపప్పు | ... | 18-00 |
| మినపప్పు | ... | 11-00 |
| ఛాయమినపప్పు | ... | 12-50 |
| పెసరపప్పు | ... | 11-50 |
| చింతపండు | ... | 22-00 |
| బెల్లం | ... | 8-00 |
| పంచదార | ... | 8-80 |
| ఉల్లిపాయలు | ... | 8-00 |
| బొంబాయిరవ్వ | ... | 6-20 |
| గోధుమరవ్వ | ... | 8-00 |
| ఇడ్లీరవ్వ | ... | 4-80 |
| మైదా | ... | 6-20 |
| గోధుమపిండి | ... | 6-50 |
| శనగపిండి | ... | 12-50 |
| అల్లం | ... | 12-00 |
| ఎండుమిర్చి | ... | 22-00 |
| వెల్లుల్లిపాయలు | ... | 30-00 |

# "శ్రీ అన్నమయ్య" రికార్డింగ్

సముద్రాల కంబైన్స్ సంస్థ ప్రముఖ దర్శకుడు సి.ఎస్.రావు దర్శకత్వంలో తాళ్ళపాక అన్నమాచార్యుల దివ్య చరిత్రను "శ్రీ అన్నమయ్య" పేరిట చిత్రంగా నిర్మిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన పాటల రికార్డింగ్ జనవరి 17వ తేదీ ఉదయం సంగీతా థియేటర్‌లో జరిగింది. పద్మశ్రీ డాక్టర్ మంగళం పల్లి బాలమురళీ కృష్ణ దీనికి సంగీతం సమకూర్చుతున్నారు.

| SAT | May 4, 1991 | Sugrīva sakhyam, Vāli vadham | Kiṣkindhā kāṇḍam |
| SAT | May 18, 1991 | Sīta darśanam, Angulīya pradānam | Sundara kāṇḍam |
| SAT | Jun 1, 1991 | Vibhīṣaṇa śaraṇāgati, Rāvaṇa vadham | Yuddha kāṇḍam |
| SAT | Jun 15, 1991 | Vibhīṣaṇa pattābhiṣekam, Sītā Rāmā pattābhiṣekam, Rāmāyaṇa sampūrti | Yuddha kāṇḍam |

# అన్నమయ్య కీర్తనలు - అడియేన్

మఱ్ఱి ఆకునే నావగా చేసుకుని తేలాడుచున్న స్వామి - వటపత్రశాయి - సదా ఎల్ల లోకాలను పాలించే స్వామి - అందుకే త్యాగరాజు గారు "బ్రోచే వారెవరురా - నిను వినా - రఘువరా" అని కీర్తించారు. ఈ వటపత్రశాయి - శ్రీమద్భాగవత పురాణంలో మార్కండేయ మహర్షికి దివ్యదర్శనము ఈ విధంగా కలిగిందని వర్ణించబడింది. అలాగే గజేంద్ర మోక్షంలో - "లోకంబులు, లోకేశులు, లోకస్థులు తెగిన తుది అలోకంబగు పెంజీకటి కవ్వల నెవ్వండే వాకృతి వెలుగు" అని పోతన గారు కీర్తించారు. నారాయణ శబ్దానికి వ్యుత్పత్తి ఈ వటపత్రశాయి రూపం - ఎల్ల లోకాలను పాలించడం, "పరిత్రాణాయ సాధూనాం - వినాశాయచ దుష్కృతాం" వారికెప్పుడూ లోక రక్షణే కర్తవ్యం.

నీటిలోని చేపకు ఈత నేర్పుకోవలెనా? అన్నమయ్య గారి చాటు మత్స్యావతార వర్ణనం చేశారు. సోమకాసుర సంహారం గావించి, వేదోద్ధరణం జరిపినదే మత్స్యమూర్తి - "భగవతో మాత్స్యం వపుః పాతునః" - అటులనే ద్వితీయ పాదంలో కూర్మావతార ప్రశంస చేశారు. దేవాసురులు క్షీరసాగరమథనం గావించునప్పుడు ఆ శ్రీ మహావిష్ణువు కూర్మమూర్తియై, అమృతపానాన్ని దేవతల చేత చేయించారు. ఆనాడు వారు, హరిగా దేవతలలో చేరి చిలుకుతూ, కూర్మమూర్తిగా మంధర గిరి (తన వంశ)గ కవ్వంగా వుంచి, తదుపరి మోహినీ మూర్తియై బహువేషధారియై వెలసినారీ తిరువేంకటాధిపులు. "నిద్రాణస్య పరస్య కూర్మవపుషో నిఃశ్వాసవాతోర్మయః" అన్న దేశికుల వారి వాక్యాన్ని అనువదించారీ అన్నమయ్యగారు.

మూతి దోసిలిగా పట్టి భూదేవిని (మట్టిముద్దను) పైకెత్తినారు వేంకటేశుల వారు వరాహరూపంలో - దుష్టరాక్షసుడైన హిరణ్యాక్షుని సంహరించి, భూదేవిని ఉద్ధరించినారీ ఆదిపురుషులు. "బ్రహ్మస్తంబ మసౌ దసౌ భగవతో ముస్తేవ విశ్వంభరా!" విశ్వమునంతటినీ భరించే భూదేవినే అవలీలగా ఎత్తినారీ మహావిష్ణువు. రోతమైన పేగులు పేరులు గలవాడు - శ్రీ నృసింహ మూర్తి - "ఇందుగలడందు లేడను సందేహము వలదన్న" భాగవత శిఖామణి శ్రీప్రహ్లాద వాక్పరిపాలనకై - నరసింహ మూర్తిగా వెలసి, హిరణ్యకశిపు వధ గావించి ప్రేవులనే పేరులు (దండలు)గా దాల్చిన స్వామి - వైకుంఠ కంఠీరవులు - "యత్పాదద్భువనాద వంధ్య జఠరా యాదృచ్ఛికాద్వేధసాం" - లీలా మాత్రంగా గర్భచ్ఛేదము గావించినారు - అవంధ్యుడైన దానవుని - విష్ణుభక్తుడైన ప్రహ్లాదునిపై ద్వేషం పెంచుకొన్న పిదప, సంహరిస్తానని బ్రహ్మదేవునికి మాట యిచ్చారు గదా - తదుపరి వామనావతారం - కోడెకూంత నోరి వాని కుఱ్ఱ తమ్ముడైన వాడు - వామనావతార ప్రాశస్త్యం - బలిని నిగ్రహించి స్వర్గసీమను ఇంద్రునికి కట్టబెట్టడం - ఈ ఇంద్రుడు అహల్యాజారుడైననూ - శరణాగతుడు గనుక - స్వామి కనికరించాడు. ఇంద్రుడు తోడేరూపంలో - కాకాసురోక్ అనికూసి, గౌతమ మహర్షి స్నాన సంధ్యానుష్ఠానార్థం వెడలిన పిదప అహల్యతో కార్య కలాపాలు సాగించిన - ఇంద్రునికి - తమ్ముడై. ఉపేంద్రుడై - (కశ్యప-అదితికి తనయుడై). లక్ష్మీనాథుడై యుండి గూడా మూడడుగుల నేలను యాచించడానికి సిద్ధపడ్డాడీ స్వామి - శరణాగతవత్సలుడు - శ్రీ వేంకటాధిపుడు. ఆ శ్రీహరి యితడు - "త్రైయక్ష మకుటం పునన్నవతు నస్త్రై విక్రమో విక్రమః" - త్రివిక్రమ స్వామిని ప్రశంసించారు అన్నమాచార్యుల వారు.

బూడిద పూసిన వాని బుద్ధుల వాడు - పరశురామ స్వామి - పరశురాముల వారు - పరమశివుని శిష్యులు - శివుడు - భస్మోద్ధూళిత సర్వాంగులు - వారి శిష్యులు - పరశురాములు - అందుకే శ్రీరాముల వారు శివధనుర్భంగం గావించినారని కోపించినారు. - ఆ శంకరుల వారు త్రిపుర సంహారం గావిస్తే - వారి శిష్యులైన పరశురాముల వారు క్షత్రియ సంహారం చేశారు - "అక్షత్రామిహ సంతతక్షయ ఇమాం త్రిః సప్తకృత్వః క్షితిమ్" - 21 సార్లు క్షత్రియ సంహారం చేశారు. మూడు వన్నె లేడి వెంట మాయల బడిన వాడు - మాయజాల ప్రవీణుడైన మారీచ రాక్షసుడు బంగారు లేడియైనప్పుడు - సీతాదేవి కోరికపై మానుషరూపం ధరించిన ఆ మాధవుడు - ఆ శ్రీరామచంద్రుడు - మాయలో బడినాడు - శ్రీరామావతారంలో. "దైవీహ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా" అన్న ఉపనిషద్వ్యాఖ్యానుసారం - ఆ శ్రీమన్నారాయణుడే రామరూపధారియైనా - మానవుడిగా యున్నందున మాయలో బడినప్పుడు - సర్వసాధారణ మానవులమైన మనం ఆ శ్రీహరి మాయను దాటగలమా? - తప్పక దాటగలము - ఎటులనగా "మామేవయే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే -" ఆ శ్రీమన్నారాయణుని పాదాల చెంత ఆచార్యాజ్ఞానుసారం శరణాగతిని పొందినప్పుడు ఆ వైష్ణవ తత్త్వాన్ని శీర్షించుకొనినప్పుడు - అందుకనే శివప్పుడు భోగిని దండకము రచించి రసిక సామ్రాట్ గా వుండి - వీరభద్ర విజయము రచించిన వీరశైవుడై యుండి - తదుపరి - తారక మంత్రోపదేశానంతరం మహాభాగవతుడు - శ్రీవైష్ణవుడై - భాగవత రచన చేసిన పోతన మహాకవి యిలా అన్నాడు - "కానని వాని నూతగొని కానని వాడు విశిష్టవస్తువుల్ గానని భంగి ...... కొందరు గందురు ఆకించన వైష్ణవాంఘ్రి సంస్థాన రజోభిషిక్తులు, సంసృత కర్ములు దానవేశ్వరా." అని - కర్మ తొలగవలెనంటే - వైష్ణవుల పాదధూళిని శిరస్సున ధరించమన్నాడు పోతనగారు. ఎవరు అలా వైష్ణవ పాదధూళిని ధరిస్తారు? శరణాగతి పొందినవారు. అప్పుడు మాయ దూరమవుతుంది. అందుకనే శ్రీరాముల వారు "సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి యాచతే - అభయం సర్వభూతేభ్యో దదామి..." అని వాల్మీకి రామాయణంలో చెప్పారు.

దూడల - ఆవుల గాచి దొరయైన వాడు - బలరామ స్వామి - "నమో బ్రహ్మణ్యదేవాయ గోబ్రాహ్మణ హితాయచ..." అందుకే గోరక్షణం చేశారు. - ఆకసాన బారే వూరి అతివల మానములు కాకు సేయు వాడు - శ్రీకృష్ణ పరంధామ - యమున సూర్యపుత్రి - ఆకాశగామి - ఆ యమునా తీరవాసులు - గోపికా సుందరులు - ఆ గోపికా మానస చోరుడు - శ్రీకృష్ణ పరంధాముడు - తురగము పైవాడు - ఆ కల్కి మూర్తి - ఇకపై అవతరించనున్న స్వామి - "కల్కి విష్ణుయశస్సుతః కలికథా కాలుష్య కూలంకషః" - మరి శ్రీకృష్ణులో - "కాళింది రసికాయ ... రంగోపంగ విశంక మధురాపర్యాయ చర్యాయతే" - ఆ బలరామస్వామి - "క్షీరం శర్కర యేవ యాభిరపృథగ్ భూతాః ప్రభూతైర్ గుణైః" - ఈ విధంగా ఈ దశావతార మూర్తియైన శ్రీ మహావిష్ణువే - వేంకటగిరిపై విష్ణువక్షస్థలాలయమైన ఇందిరా రమణి (శ్రీ మహాలక్ష్మి) సహితుడై - ఏ కాలము పాయ వేని - సాటి లేని - భక్తాభీష్ట వరప్రదాయి - ఏడుకొండల స్వామి - తిరువేంకటేశ్వరుడు - మంగళం మహత్"

"సర్వే సాధుజనా సుఖినో భవంతు - సమస్త సన్మంగళాని సంతు - శ్రీ అలర్మేల్ మంగై సహిత శ్రీ శ్రీనివాస కటాక్ష సిద్ధిరస్తు - మహాభాగవత శ్రీవైష్ణవాగ్రేసర అన్నమాచార్య ప్రసాద సిద్ధిరస్తు -

## లలిత రాగం - రూపక తాళం

తెప్పగా మఱ్ఱాకు మీఁద తేలాడు వాడు - ఎప్పుడు లోకము లెల్లనేలేటి వాడు ॥
మొంత నీటి మడుసులో ఈతగరచిన వాడు - పాతగిలే నూతి క్రింద పాయని వాడు
మూతి దోసి పట్టి మంటి ముద్ద పెల్లగించు వాడు - రోతమైన పేగుల పేరులు గలవాడు ॥
కోడెకూంత నోరి వాని కుఱ్ఱ తమ్ముడైన వాడు - బూడిద బూసిన వాని బుద్ధుల వాడు
మూడు వన్నె లేడి వెంట మాయల బడిన వాడు - దూడల ఆవుల గాచి దొరయైన వాడు ॥
ఆకసాన పారే ఊరి అతివల మానముల కాకు సేయు వాడు - తురగము పై వాడు
ఏకమై వేంకటగిరిని ఇందిరా రమణి గూడి యే కాలము బాయని మేన వేడి వాడు ॥

## TWELVE RULES FOR RAISING CHILDREN

Remember that a child is a gift from God, the richest of all blessings. Do not attempt to mold him in the image of yourself, your father, your mother, your brother, or your neighbor. Each child is an individual and should be permitted to be himself.

Don't crush a child's spirit when he fails. And never compare him with others who have done better.

Remember that anger and hostility are natural emotions. Help your child find socially acceptable outlets for these feelings or they may be turned inward and create physical or emotional problems.

Discipline your child with firmness and reason. Don't let your anger throw you off balance. If he knows you are fair, you will not lose his respect or his love. Make sure the punishment fits "the crime." Even the youngest child has a keen sense of justice.

Present a united front. Never join with your child against your husband or your wife. This creates emotional conflicts and generates destructive feelings of guilt, confusion and insecurity.

Do not give your child everything his little heart desires. Permit him to know the thrill that comes from earning something. Do not deny him the greatest pleasure of all, the satisfaction that comes with achievement.

Do not set yourself up as a model of perfection. This is a difficult role to play 24 hours a day. You will find it easier to communicate with your child if he knows that Mom and Pop can make mistakes, too.

Don't make threats in anger or glowing promises when you are in a generous mood. Threaten or promise only what you can deliver. To a child, a parent's word means everything. If he loses faith in his parents, he will have difficulty believing in anything.

Do not smother your child with gifts and lavish surprises. The purest and the healthiest love expresses itself in day-in, day-out discipline. Consistency builds self-confidence, trust and a strong base for character development.

Teach your child there is dignity in hard work, whether it is performed with a shovel or with delicate fingers that hold surgical instruments. Let him know that a useful life is a rewarding one and that a life of ease and pleasure-seeking is empty and meaningless.

Do not try to protect your child against every blow and disappointment. Allow him to get a few lumps; adversity strengthens character and makes us compassionate. Trouble is the great equalizer, the common denominator of living. He is bound to have some trouble in his life. Let him learn how to handle it.

Teach your child to love God and to love his fellow man. Don't SEND your child to a place of worship—TAKE him there. Children learn from example. Faith in God can be his strength and his light when all else fails.—Ann Landers

## *Twelve Rules for a Happy Marriage*

*1. Never both be angry at once.*

*2. Never yell at each other unless the house is on fire.*

*3. Yield to the wishes of the other as an exercise in self-discipline, if you can't think of a better reason.*

*4. If you have a choice between making yourself or your mate look good—choose your mate.*

*5. If you feel you must criticize, do so lovingly.*

*6. Never bring up a mistake of the past.*

*7. Neglect the whole world rather than each other.*

*8. Never let the day end without saying at least one complimentary thing to your life partner.*

*9. Never meet without an affectionate greeting.*

*10. When you've made a mistake, talk it out and ask for forgiveness.*

*11. Remember, it takes two to make an argument. The one who is wrong is the one who will be doing most of the talking.*

*12. Never go to bed mad.*

* * *

## THE TEN COMMANDMENTS OF LOVE

*Thou shalt put thy mate before thy mother, thy father, thy son and thy daughter, for thy mate is thy lifelong companion.*

*Abuse not thy body with excessive food, tobacco or drink, that thy days may be many and healthful in the presence of thy loved ones.*

*Permit neither thy business nor thy hobby to make of thee a stranger to thy children, for the most precious gift a parent giveth his or her family is time.*

*Forget not the virtue of cleanliness.*

*Make not thy mate a beggar, but willingly share with thy mate thy wordly goods.*

*Forget not to say, "I love you." For even though thy love may be constant, thy mate doth yearn to hear those words.*

*Remember that the approval of thy mate is worth more than the admiring glances of a hundred strangers, so cleave unto thy mate, and forsake all others.*

*Keep thy home in good repair, for out of it cometh the joys of old age.*

*Forgive with grace. For who among us does not need to be forgiven?*

*Honor the Lord thy God all the days of thy life, and thy children will rise up and call thee blessed.*

* * *

Thanks to Star ledger

## విజ్ఞప్తి

## మనుస్మృతి - తెలుగులో అనువాదం

సంస్కృతంలో 3000 శ్లోకాలుగల మనుస్మృతి ప్రపంచంలో మానవుని ధర్మశాస్త్రాలలో మొదటిదని చెప్పవచ్చు. ఈ గ్రంథానికి యితర భాషలలో ఆంగ్లం, జర్మనువంటి వాటిలో కూడ అనువాదాలున్నాయి. కాని తెలుగులో ఉన్నట్లు గోచరించదు. భారతీయ ధర్మశాసనాలు, కొన్ని ఇతర దేశాల, ముఖ్యంగా ప్రాచ్య దేశాలవి, చాలావరకు మనుస్మృతి యాధారంగానే ఉన్నవి. సామాన్య తెలుగు పాఠకునికి సుబోధక మగునట్లు శ్రీ మండపాక శ్రీరామమూర్తి (Retd. Budget Officer, TISCO, Jamshedpur) శిష్ట వ్యవహారికాంధ్రంలో మనుస్మృతిని అనువదించేరు. సుమారు 500 పుటలు గలముద్రిత గ్రంథంలో మనుస్మృతి మూలశ్లోకాలు తెలుగు లిపిలో ఉండును. ప్రతి వెల రూ॥ 100 నిర్ణయించేం. ఏప్రిల్ 1991 నాటికి వెలువడగలదు.

ఈ గ్రంథప్రచురణ సహాయనిధికి క్రింద సూచించిన వర్గాలలో విరాళాలను అర్థిస్తున్నాం. దాతలపేర్లను, విరాళాలను గ్రంథంలో ప్రచురించబడును. దాతలకు వారి విరాళవర్గాన్ని బట్టి గ్రంథప్రతులను అందజేస్తాం.

| విరాళాల వర్గం | కనీస విరాళం రూ॥ | అర్హత ప్రతుల సంఖ్య |
|---|---|---|
| 1. మహారాజ పోషకులు | 1,116 | 10 |
| 2. రాజపోషకులు | 558 | 5 |
| 3. పోషకులు | 300 | 3 |
| 4. సహాయకులు | 116 | 1 |

తే 31-3-1991 దీ లోపున రూ॥ 90 పంపినవారికి ఒక ప్రతి పంపబడును.

పై కాన్ని బ్యాంకు డ్రాఫ్టు లేక పోష్టలు ఆర్డరు రూపంలో గీర్వాణాంధ్ర సాహిత్య పరిషత్ పేర (Geervana Andhra Sahitya Parishat) జంషెడ్పూరులో చెల్లుబడికి ఈ దిగువ చిరునామాకు పంపించాలి. నగదు, చెక్కులు. మనియార్డర్లు అంగీకరించబడవు.

Geervana Andhra Sahitya Parishat
C-43, B Block, Paradesipara
Sonari, JAMSHEDPUR-831 011.

మనుస్మృతి అనువాద ప్రచురణకు తెలుగు పాఠకులు తమ శక్త్యానుసారం ప్రోత్సహిస్తారని విశ్వసిస్తున్నాం.

జంషెడ్పూరు
1-12-1990

గీర్వాణాంధ్ర సాహిత్య పరిషత్
వజ్ఝల కాళిదాసు-అధ్యక్షుడు

## అమెరికాలో మన నవ్వులు-పువ్వులు

1. ట్రాఫిక్ లైట్లు కూడా గమనించకుండా అతి వేగంగా నడుపుతున్న టాక్సీడ్రైవరులో ప్రయాణం చేస్తున్న ఒక పెద్దమనిషి భయంగా:-

"జాగ్రత్త! బాబూ!! పెళ్ళాం, పిల్లలు కలవాడిని, నిదానం!!

డ్రైవరు:- "అయితే నాకేమంది??? ఆ జాగ్రత్త, నిదానం ఏదో మీరు పడాలి గానీ!!!

—×——×—

2. మాందాకోళం వాడు:- అమ్మా! మాందాకోళం తల్లీ, పిడికెడు అన్నం పెయ్యి తల్లీ!!

ఇంటి ఇల్లాలు:- వెళ్ళి రా బాబూ.....

రెండు సందులు తిరిగి మళ్ళ అదే యింటి ముందు మాందాకోళం తల్లీ అని అరుస్తాడు.

ఇంటి ఇల్లాలు (కోపంగా) :- ఇప్పుడే కదా వెళ్ళమన్నది.

మాందాకోళం వాడు :- "మీరే కదమ్మా! వెళ్ళిరమ్మన్నారు??

- చలపతి మానికొండ
Flushing, New York

# నోర్ముయ్

ఈ మాట పదే పదే చెవుల్లో వినపడుతుంటే భరించలేక చెవులు కూడా మూసుకుంది జానకి. ఈ మాటతో పరిచయం ఒక్కనాటిది కాదు. ఒక సంవత్సరానిదీ కాదు. ఊహ తెలిసిన క్షణం నుంచీ ఎప్పుడూ ఎవరో ఒకరు జానకిని ఈ మాట అంటూనే వున్నారు.

చిన్నతనంలో ఎక్కడ ఏం చూసినా, ఏం జరిగినా పట్టలేని సంతోషమో కోపమో బాధో కలిగేవి. వాటిని అమ్మకో నాన్నకో చెప్పాలని పరిగెత్తేది. తన ఆవేశాన్నంతా ప్రదర్శిస్తూ చెప్పబోతే వాళ్ళు వెంటనే — "నోరు మూసుకుని అవతలకు నడువు, ఎక్కడలేని సంగతులూ నీకే కావాలి" అని కసిరేవాళ్ళు.

అమ్మా నాన్నలే కాదు. అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మ, అత్త, పిన్ని, మామయ్య, బాబాయి అందరూ అంతే.

"ఎందుకట్లా వాగుతావు" అనేవారు.

"ఆడపిల్లకంత నోరు పనికి రాదు" అనేది అత్త ఎంత నోరు తనది?

వెళ్ళి అద్దంలో చూసుకుంటే ఎర్రని పెదవులతో బుల్లి నోరు కనిపించింది. ఇంత చిన్న మూతిని పట్టుకుని ఎందుకలా అంటుంది?

ఇంత చక్కని మూతి మీద వాత పెడతానని అమ్మ ఎందుకంటుంది?

ఆడపిల్లలకు నోరు ఎందుకుండకూడదు?

అన్నలూ తమ్ముళ్ళూ ఊరిమీద పడి తిరుగుతుండేవారు. అన్నాల వేళకొచ్చి అన్నం తినడం, నిద్రపోవడం. వాళ్ళు బయట తిరిగి ఆడేటప్పుడు హాయిగా అరుచుకుంటారు. మాట్లాడుకుంటారు.

అన్నలు కాలవలో ఈతకి దూకుతూ ఎల్లా అరుస్తారనీ..!

జానకి ఒక రోజు పెరట్లో తొట్టె నిండా నీళ్ళు వున్నప్పుడు, తొట్టె అంచుమీద నిలబడి పెద్దగా అరుస్తూ తొట్లోకి దూకింది.

తొట్లో నీళ్ళన్నీ ఆనందంతో చిందులేసేసరికి జానకి సంతోషం పట్టలేక మరి రెండు కేకలేసింది. గట్టిగా గొంతు నరాలు పొంగేలా అరిచింది.

నాయనమ్మా, నాన్నా ప్రత్యక్షమయ్యారు.

నాన్న ముఖం అసహ్యంగా చేసుకుని జానకిని తొట్లోంచి ఎత్తి బైటపడేశాడు. బట్టలు లేని జానకిని చూసి చీదరించుకుంటూ "సిగ్గు లేదు" అని తిడుతూ వెళ్ళిపోయాడు. అన్ననూ తమ్ముళ్ళనూ కాలవకి స్నానానికి తీసికెళ్ళి వాళ్ళు బట్టలు విప్పుకుని ఈత లేస్తుంటే నవ్వి నవ్వి,అలసిపోయే నాన్న!

తనను కాలవకెలాగూ తీసికెళ్ళడు. ఇంట్లో తొట్లో దిగకూడదూ? అప్పుడు బట్టలెందుకు? ఈమాటే నాయనమ్మ నడిగితే వీపు మీద రెండు అంటించి "నోరు మూసుకోవే సిగ్గుమాలిన దానా" అన్నది.

మాటలు నోట్లో నుంచి వస్తున్నాయేగాని అసలు పుట్టడం తలకాయలో నుంచి పుడుతున్నా యని వయసు వస్తున్న కొద్దీ జానకి గ్రహించింది. అందుకే

"నీ నోరు కుట్టెయ్యాలి" అని అత్త అంటే జానకి పకపకా నవ్వింది.

"నీకు తెలియదా? మాటలు పుట్టేది ఇక్కడ. నోట్లో నుంచి వస్తున్నాయంతే" అని తలకాయ మీద కొట్టుకుంది.

"నీ తెలివి మండినట్టే వుంది" అని వీపు మీద దబ దబా బాదింది అత్త.

తలకాయలో మాటలు పుడుతున్నప్పుడు వాటిని వెంటనే బైటికి రానీయకూడదనీ,కొన్నింటిని అసలు రానీయకూడదనీ జానకికి ఆలస్యంగానైనా అర్థమయింది.

మాటల సంగతి సరే — తన మాటలు పెద్ద వాళ్ళకు అర్థం కావు. కోపం వస్తుంది. వాళ్ళ మాటలకు తనకు ఏడుపొచ్చినట్టే తన మాటలకి వాళ్ళకూ కోపం వస్తుందేమో.

కానీ నవ్వు — నవ్వేం చేసింది?

నవ్వితే ఎవరికైనా బాధ ఎందుకు? కోపం ఎందుకు? అందునా జానకికి నవ్వు పెదవుల మీదనే వుంటుందా అన్నంత తొందరగా వచ్చేస్తుంది. ఇంటా బయటా ఎన్నో చిత్రాలు! ఎన్నో తమాషాలు! అన్నిటికీ నవ్వు వస్తుంది. ఎట్లా ఆపాలి? నవ్వు వచ్చేవన్నీ ఎదురుగా కన్పిస్తున్నా నవ్వకూడదు!

నవ్వితే కొడతారు గదా? కొడితే నొప్పేస్తుంది గదా? నొప్పికి ఏడుపొస్తుందా — ఏడవగూడదు.

నొప్పి పుట్టేలా కొట్టి ఏడవ వద్దంటున్న పెద్దాళ్ళను చూసి ఆశ్చర్యపోయేది జానకి. "కొట్టక పోతే ఏడవదుగా" అనడిగింది ఒకసారి తండ్రి తమ్ముడ్ని కొట్టి ఏడవవద్దని గదుముతుంటె.

"నువ్వు నోరు మూయకపోతే వీకు పడతాయి. వెధవ ప్రశ్నలని వెధవ ప్రశ్నలు. ఏం లేకపోయినా నోరొకటి ఇచ్చాడు దేవుడు" నాన్న కోపం ఇటు తిరిగింది.

దేవుడు నోరిచ్చాడు. నోటితో మాట్లాడతారు, నవ్వుతారు, ఏడుస్తారు.

మరి ఇదేమీ చెయ్యొద్దంటారెందుకు? ఇవన్నీ చెయ్యకూడనివైతే దేవుడు నోరివ్వడం ఎందుకు? జానకి చిన్ని బుర్ర అంతకు మించిన ఆలోచన భరించలేక పోయేది. ఎదురుగా కనపడుతున్న ఏ చెట్టునో పుట్టనో పట్టుకుని ఈ విషయం వదిలేసేది.

జానకికి క్రమంగా ఎన్నో చిత్రమైన విషయాలు తెలిశాయి.

ముందు చిన్న పిల్లలను పెద్దవాళ్ళు నోరు ముయ్యమంటారని అర్థమైంది.

తర్వాత చిన్న పిల్లల్లో కూడా ఆడ పిల్లలు ఎక్కువ సార్లు నోరుమూసుకోవాలని అర్థమైంది. ఐతే ఊహ పెరిగే కొద్దీ పెద్ద ఆడవాళ్ళను కూడా మగవాళ్ళు నోరుముయ్యమంటారని తెలిసింది. నాన్న అమ్మా, నాయనమ్మలను చాలాసార్లు 'నోరు మూసుకోండి' అనేవాడు. ఆడ పిల్లలు పెద్దయినా తోటి ఆడవాళ్ళతోనే మెల్లిగా మాట్లాడాలి గానీ మగాళ్ళ దగ్గర నోరు మూసుకునే వుండాలి అనుకుంది జానకి. ఐతే జానకి ఇంకో మహా చిత్రమైన విషయం కనిపెట్టింది.

నాన్నా, అమ్మా- ఒకరేమిటి ఇంట్లో ఆడా మగా పిల్లలతో సహా అందరూ అందరికంటే పెద్దాడైన ఎంకటి గాడిని నోరుమూసుకోరా అంటారు. జానకి ఒకోసారి తను కూడా వెంకటిని 'నోరుమూసుకో' అని అందామని చాలాసార్లు అనిపించింది.

కానీ ఎంకటి జానకితో చాలా మంచి కబుర్లు చెప్పేవాడు.

ఓల్గా

స్త్రీ పురుషుల మధ్య వున్న అసమానత సామాజిక జీవనంలోని అన్ని అంశాలలోకి చొరబడింది. ఆఖరికి భాషలో మాటల అర్థాలు కూడా మారిపోయాయి. 'నోర్ముయ్' అని మగవాడు మరో మగవాడిని అంటే ఒక రకం అర్థమూ, స్త్రీని అంటే మరొక రకం అర్థమూ వుంటుంది. నిజానికి యీ 'నోర్ముయ్' అణచివేతకి వ్యతిరేకంగా నోరు మరింత తెరవాల్సి వుంటుందని, అణచివేతకు గురవుతున్న వాళ్ళకు తెలీకుండా ఆపడం ఎవరి తరం?

దూడలు అరిస్తే వాటి భాషలో అవి ఏమంటున్నాయో చెప్పేవాడు. పిట్టలు జామ చెట్టు మీద మీటింగ్ పెట్టుకుని ఏం మాట్లాడుకుంటున్నాయో చెప్పేవాడు. మబ్బులు తొందర తొందరగా ఇళ్ళకెందుకు పరిగెత్తుతున్నాయో చెప్పేవాడు. మబ్బులు పొట్టల్లో నీళ్ళు పెట్టుకుని గబగబా ఇంటికి పరిగెత్తి కుండల్లో వింపుకోవడం, ఇల్లు చేరలేకపోతే ఆ నీళ్ళన్నీ కారిపోయి వర్షంగా కురవడం ఎంకటి చెబుతుంటే నోరు తెరుచుకుని వినేది జానకి. 'నోరుముయ్ ఏంటా వాగుడు' అనాలని మర్చిపోయేది.

మళ్ళీ ఎంకటిగాడు చెప్పే ఆ మాటలే అమ్మకో, నాన్నకో చెప్పబోతే వాళ్ళు జానకిని నోరుమూసుకోమనే వాళ్ళు. బీదవాళ్ళనీ, తక్కువ కులం వాళ్ళనీ, ఆడాళ్ళనీ నోరుముయ్యమని అంటారని జానకి గ్రహించింది.

అప్పట్నించి జానకి అతి తక్కువ మాట్లాడడం ప్రయత్నపూర్వకంగా అలవరుచుకుంది.

ఒళ్ళో, ఇంట్లో నోరు విప్పకుండా పనులు చేయడం నేర్చుకుంది.

జానకిని అందరూ మెచ్చుకున్నారు.



తలకాయలో పుట్టే మాటలను ఆపెయ్యడం కోసం కృషి చేసిన జానకి తన తలకాయలో మాటలు పుట్టడం క్రమంగా తగ్గిపోతోందని గ్రహించలేకపోయింది. మాట్లాడకుండా వుంటే తనలో కలిగే అశాంతి క్రమంగా తగ్గిపోతోందని సంతోషించిందే కాని తనకున్న ఊహాశక్తి పోతోందని తెలుసుకోలేకపోయింది.

చిన్నతనంలో వాడిన కొమ్మలనూ రాలిన పువ్వులనూ చూసి వాటి కోసం బాధపడి వాటి దుస్థితిని నలుగురికీ చెప్పాలని ప్రయత్నించే జానకి ఈవాళ తన ఎదురుగా మనుషులు బాధపడుతున్నా ఏమీ మాట్లాడలేని దుస్థితికి వచ్చింది. నిశ్శబ్దంగా ఏడవడం తప్ప ఏమీ చెయ్యలేకపోతోంది.

పిట్టల అరుపులకూ, లేగ దూడల గంతులకూ చిందులు వేసే జానకి ఇప్పుడు తన ఎదురుగా ఎంత సంబరం జరుగుతున్నా చిరునవ్వుతో నిశ్శబ్దంగా నిలబడడం నేర్చుకుంది.

జానకికి పెళ్ళయింది. వరుడు అందగాడు. మంచి ఉద్యోగస్తుడు. జానకి తనలో తాను మురిసిపోయింది.

అయితే ఆ మురిపెం పోయి దాని స్థానంలో భయం ప్రవేశించడానికి ఎంతో కాలం పట్టలేదు.

"ఏంటా చూపులు- ముంగిలా మాట్లాడవేం" జానకి భర్తకు జానకి మౌనంతో చిరాకు వచ్చేది. ఏం చెప్పినా విని ఊరుకునే జానకి, బదులివ్వకుండా చెప్పిన పని చేసే జానకి అతనికి చాలా అసహనం కలిగించింది.

తన భర్తకు మాటలూ కబుర్లూ కావాలని అర్థమయ్యేసరికే జానకి చెంపలు వాచిపోయాయి. జానకి మళ్ళీ మాటలు నేర్చుకోవడం మొదలు పెట్టింది. నోరు విప్పడం మొదలు పెట్టింది. తనకు కలిగిన ప్రతి అనుభూతినీ మాటల్లో చెప్పడం ఒకప్పుడెంతో తేలికగా వుండేది.

ఇప్పుడలా కాదు.

ఇప్పుడు మాటల కోసం యుద్ధం చేయవలసి వస్తోంది.

మెదడులో యుద్ధం, గొంతులో యుద్ధం, నాలుక మీదా, పెదవుల పైనా యుద్ధం. ఈ యుద్ధంలో అపజయం కలిగినా అలసట కలిగినా జానకి ప్రయత్నం మానలేదు.

నెమ్మది నెమ్మదిగా నడకరాని బుడతడు పడుతూ లేస్తూ నడక నేర్చినట్టు మాటలు నేర్చింది. జానకిలో మార్పుకి భర్త కూడా సంతోషించాడు.

జానకి అతనికేం కావాలో, అతని ఇష్టాలేమిటో అడిగి కనుక్కుంటున్నప్పుడూ, అతని ఇష్టాలు తీరుస్తానని చెబుతున్నప్పుడూ అతను చాలా సంతోషించాడు.

అతని పనులనూ ప్రవర్తననూ అందాన్నీ జానకి ముచ్చటైన మాటల్లో మెచ్చుకుంటుంటే అతను నిజంగానే సంతోషించాడు. ఐతే జానకి మాటలు అంతటితో ఆగలేదు. జానకి చిలక కాదు. మనిషి. జానకి మరికొన్ని విషయాలు అడగడం, మాట్లాడడం మొదలుపెట్టేసరికి భర్తకు మళ్ళీ చిరాకు మొదలయింది.

కనుబొమ ముడితో ప్రారంభమైన ఆ చిరాకు క్రమంగా జానకి మాటలతో పాటు పెరిగింది. ఒకానొకరోజు బద్దలయింది.

## "నోర్మూయ్ -ఆడదానికంత నోరు పనికి రాదు" "ఆడదానివి నోరు మూసుకుని పడుండు"

భర్త ఈ మాటలన్న రోజు జానకి పిచ్చిగా నవ్వింది. కళ్ళల్లో నుండి నీరు కారేలా నవ్వింది. నవ్వి నవ్వి నిలబడలేక మంచం మీద పొర్లింది. "ఏంటా విపరీతపు నవ్వు ఆడదానివేనా?"

జానక్కి నవ్వాగడం లేదు.

ఆ నవ్వు ఏడుపుగా మారేవరకూ ఆగదు కూడా.

## "నోర్మూయ్ - నోర్మూయ్"

జానకి చెవుల్లో ఆ మాట మారుమోగుతోంది. చెవులు మూసుకున్నాసరే-

ఆ మాట చెవుల ద్వారా వచ్చినప్పటికీ తలకాయలో పుట్టింది. రక్తంలో ఇంకింది. ●

## ఘాటు హాస్యం : శరాంసుకో
LIVERMORE, CA.

అతగాను :- ఏమండీ! మీరు హాస్యంగా మాట్లాడగలరని విన్నాను, కేవలం ద్రాక్షా, కదళీ, నారికేళ పాకాలలో కవితలు వ్రాయడమే కాకుండా!

నేను :- అవును నాయనా, మరో పాకం వుంది పాషాణ పాకం అని.

అతగాను :- అలాంటిదెప్పుడూ నేను వినలేదు, ఒకటి వినిపించండి, దయ చేసి.

నేను :- నారికేళపాకమే, పాకం బాగా ముదిరిపోతే పాషాణపాకంగా మారుతుంది -

- పదలత్ తాండవ సాట్టహాస విరుషద్ సర్పా మహాభేలనిః
స్తనిత స్ఫాటిత దిగ్ విదిక్తట నట భ్రాట్, పర్వతేశప్రభూ!

అతగాను :- ఏమీ కొరుకుడుపడటం లేదు, బి.ఎ. తెలుగులో సెకండ్ క్లాసు కూడా తెచ్చుకున్నా.

నేను :- రాతిని కొరకగలవా, మరి?

అతగాను :- తలబద్దలు కొట్టుకోవాలి, పాషాణకోదాహరణ అన్వర్థంగా (true to its meaning) ఉంది.

నేను :- నిజమే, లోపల ఏదన్నా వుంటే బయట పడుతుంది. వెనకటికి మా మిత్రులు భమిడిపాటి వారన్నారు, వాడి బుర్ర చాలా గట్టిది. మేకు కొట్టినా దిగదని . . .

(అతగాను = ఆయన, విశాఖ మాండలికం)

— × — × —

2. తెలుగు దేశంలో (1982 లో అని జ్ఞాపకం) ఒక సభలో ఎవరిదో గ్రంథం లోంచి ఒక పద్యం నేను సభ్యులకు వినిపించాను. (సభలనకండి, దానికి బూదగాంధ్రుడని అర్థం). నన్ను రానివాడి క్రింద జమకట్టి, ఒక తెలుగు లెక్చెరరు గారు "ఆ పద్యంలో ఫలానా శబ్దం "బూతు" అన్నారు. వెంటనే నేను "నిజమే. ఈ పద్యం మొదటి ఎడిషన్ లోనిది. రెండవ ఎడిషన్ లో దిద్దివుండవలె. ఈయన పుట్టకముందు జరిగింది ఆ బూతు. ఆ సంగతి ఈయనకు యింకా తెలియదు." అన్నాను (సభలో నవ్వు) - "నవ్వకండి, పాపము, ఆయన పిల్లల తండ్రి కూడానూ." అన్నాను.

బూతు అన్న పదానికి మొదట్లో తప్పుమాట, తప్పుపని అని అర్థం. నన్నయ్య గారు సభాపర్వంలో శిశుపాలుని నోట "బూతు వాగడినట్లు" అని ధర్మజ భీష్ములను అధిక్షేపించినట్లు వాడినారు.

అసలు "బూతు" పదానికి వ్యుత్పత్త్యర్థం తెలుసా? వినండి.

బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం (హీనయాన కాలం తరువాత, మహాయాన బౌద్ధంలో) విదేశాలకు కూడా వ్యాపించింది. అటు పారసీక దేశపుటంచుల దాకా బుద్ధ విగ్రహాలు వెలిసినాయి. వాళ్ళు "బుద్ధ" శబ్దం సరిగా పలుకలేక "బుత్" అన్నారు. విగ్రహమనే సామాన్యార్థంలో ప్రయోగించారు. రాను రాను, మహమ్మదీయ మతస్థులు విగ్రహారాధనను అంగీకరించరు. అందుకే హిందూ మతస్థులను "బుత్ పరస్త్"లన్నారు. "బుత్ పరస్త్ (= విగ్రహారాధక)ని నిరసించారు. దీనికి తోడు జైనమతం కూడా అంతదాకా కాకపోయినా, వ్యాపించింది. దిగంబర జైనమతం వెలిసింది.

## NORTH SOUTH FOUNDATION

***Scholarships to promote excellence, support the needy and reduce dropouts in Andhra Pradesh***

*The best asset India has is its people. Even if only 5% are gifted by nature, it amounts to over 40 million people! Unfortunately, very few of these people ever reach their maximum potential because of lack of sufficient education, trade, or skill. This shortcoming is often caused by financial hardship or lack of encouragement rather than a lack of desire or ability. As a result, a vast majority of them drop out of schools.* BREAD and North South Foundation were set up in AP and USA, respectively, to provide financial assistance and encourage students towards reaching their maximum potential.

In 1990, using news paper ads, we invited top ranking Intermediate graduates (equal to 12th grade here), who have financial hardship, to apply for assistance regardless of cast, creed, religion, sex, or geographic origin. *So far, 10 students were awarded scholarships. They come from a variety of backgrounds: the son of a rickshawala, the son of a tailor, the daughter from a freedom fighter's family, and so on. They all have one thing in common: academic excellence, but lacking funds to continue their education.* They were carefully chosen after a personal interview that also included their parents. Their interests ranged from polytechnic to engineering to medicine. Upon completion, they pledged to either pay back BREAD or to sponsor another student.

A contribution of $150 will fund a student for one year, while $600 will help him graduate in a 4 year program. The interest from a $2,000 contribution will cover a scholarship every year, or it can cover one student through graduation every 4 years. Finally the interest from $8,000 will fund a new student every year. ***If each family in our community in the US sponsors one scholarship every year, we can probably cover all gifted, but financially needy students, in Andhra Pradesh!*** Lending a hand to such students will not only help them reach their maximum potential in their lives, but it will also have the potential to indirectly help the rest of the society.

Your generous contribution will greatly aid the recipients. ***If you would like to sponsor a scholarship at a school of your choice in your name, in the name of your parents or in the name of other loved ones, you are most welcome.*** If you like to help in fund raising, organizing, writing newsletters, etc., please give us a call. Finally, do not hesitate to contact us for further information.

---

Your Tax Deductible Contribution: Enclosed is a check for $________
(payable to North South Foundation)

Name ________________________________

Street ________________________________

City ______________ ST ___ Zip _______ Tel __________

To contribute in the name of a loved one at a school of your choice, to make a non-cash gift, or to give in some other form, please contact us.

Please mail to: Dr. Ratnam Chitturi, North South Foundation
2 Marissa Ct, Burr Ridge, IL 60521 (708) 323-1966

అవైదికములని బౌద్ధ, జైన మతాలను, బ్రాహ్మణ(అనగా సనాతన హిందూ) మతస్థులూ , తదనయాయులైన కవులూ, మత వ్యవహారాలలోనూ, సంస్కృత నాటకాలలోనూ, బౌద్ధ, జైన శ్రమణకులను ఏకం చేసి ఆక్షేపణ చేస్తూ వచ్చారు. (ప్రబుద్ధుడు అని విపరీత లక్షణా వృత్తి చేత "చవట" అనే అర్థంలో ప్రయోగిస్తూ వచ్చారు ఈనాటి కిన్నీ) జైన దిగంబర విగ్రహాలున్నూ వెలిసినాయి. [ఉదా॥ శ్రావణ బెళగోళ]. అందుకే 'నగ్నబెళ్ జైన మందిరం) అని సంస్కృతుల సూక్తి (అనుకునే వారికి) ఏర్పడింది. కాగా, "బుత్" అన్న పదానికి దిగంబర (=దిసమొల) అనే దాంట్లో ప్రారంభించి తదనంతర కార్యక్రమానికిన్ని) పాకింది అర్థం. ఆ "బుత్త్" - బూతి - బూతు నకు మూలమయింది. (తత్సమ → లౌకిక మరాఠీలో, చక్ర-చాక్ (పాతిన హిందీ లోలాగ)

కానీ నన్నయ్యగారు "బూతు" శబ్దాన్ని దోషమనే అర్థంలో వాడినారు. తమకాలం నాటికే దిగంబర విగ్రహాలను చూడటం దోషమయినందు వల్ల ఈ బూతు శబ్దం తర్వాతి కాలం సారస్వతంలో శృంగారార్థంలో వాడడం ఇష్టంలేక, అప్పటి ఆచారం ప్రకారం, పెద్దన కవి "పోకటి తప్పు" అన్నారు వ్యభిచారము అనే అర్థంలో.

ఈ విధంగా నేను తెలుగు దేశంలో (1963లో అనుకుంటా) ఒక విశ్వవిద్యాలయములో ఉపన్యసిస్తుండగా, అంతా అతి జాగ్రత్తగా విన్నారు. (యస్వీ జోగారావు గారు ప్రత్యేకంగా అభినందన తెలిపారు.) సభాంతంలో) మీరంతా ఇప్పుడు జాగ్రత్తగా చదువుతున్నట్లే. పదిమందికీ చెప్తారు కూడాను, చెప్పండి. నేనేమి చేయగలను ? నోరు జారిందాయె . . . . . . .

---

ఆరభిరాగము - రూపకతాళము

పల్లవి ॥ నాద సుధారసం బిలను నరాకృతాయె మనసా ॥నాద॥
అనుపల్లవి ॥ వేద పురాణ శాస్త్రాదుల కాధారమౌ ప్రణవ ॥నాద॥
చరణం ॥ స్వరములు ఆరౌకగంటలు వరరాగము కోదండము
దురనయ దేశ్యము త్రిగుణము నిరతగతి శరమురా
సరస సంగతి సందర్భములు గల గిరములు రా
ధరభజనే భాగ్యము రా త్యాగరాజు సేవించు ॥నాద॥

"నాదం వేద పురాణ శాస్త్రాలకు ఆధారమైనది. [సామవేదం సంగీతసంబంధి అని చాలామందికి తెలిసిన విషయమే. పురాణాలను కూడా సస్వరంగా పఠిస్తేనే విన సొంపుగా ఉంటుంది.]

స. రి, గ, మ, ప, ద, ని, అనే ఏడు [ఆరౌకఏడు; ఏరాగానికైనా 'స' అనేస్వరం తప్పని సరి. మిగతావాటిల్లో ఒకటిరెండు విడిచిపెట్టవచ్చు. అందుకనే ఆరు+ఒక అని వాడబడింది] స్వరాలు చిరుగంటలుగా, శ్రేష్ఠమైన రాగము విల్లుగా (కోదండము) ఘన. నయ. దేశ్య. అనే మూడు రకాల రాగాలు మూడుపేటల వింటి నారిగా (గుణము). బాణమే తాళంగా. సమయానికి తగినట్లుగా సరసంగా తూచితూచి మాట్లాడే "సంగతులుగా" కోదండ రాముడు భాసిస్తున్నాడు. ఆతడి భజనే భాగ్యం!

రాముడు మూర్తీభవించిన సంగీతం అని ఈ కీర్తన సారాంశం. రామబాణానికి గల ప్రత్యేకత నిరతగతి (చకచకావదిలేయడం). సంగీతంలో ఇది తాళానికి వర్తిస్తుంది. రాముడి బాణం గురితప్పనిది. అలాగే మంచి సంగీతంలో తాళం తప్పుగా రాదు. 'సంగతి' అనేమాట నిత్యవ్యవహారంలో జ్ఞానాన్ని సూచిస్తుంది. సంగీతంలోని 'సంగతి'కి గల అర్థం రసజ్ఞులకు తెలిసిందే. రాముడు మాట్లాడే మాటలు (గిరములు) ఎంతో తూచి తూచి, సరసంగా, మితంగా ఉండేవి. [గాయకులు వేసేసంగతులు కూడా ఆదేవిధంగా ఉంటే సభ రక్తికడుతుంది అనే సందేశం కూడా ఈ కృతిలో లేకపోలేదు!]

ఈ పాటకు ఉపయోగించిన ఆరభిరాగం ఘనరాగం కావడం ఒక విశేషం.

కొంపెల్ల సత్యశివరామప్రసాద్ గారి వ్యాఖ్యానం.




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (in US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS:**

**M9102142:** Correspondence for a 5'5",27 yrs. US Citizen, Employed by OH as a Programmer Analyst from Telugu Arya Vysya Family. Call sister, Mrs. Dhanalakshmi, (718) 898-1888.

**M9102152:** Immigrant parents invite correspondence from South Indian Brahmin Girls for a 32 Yr. MBA student here. Pl.Cl. (216) 779-5886.

**M9103161:** Correspondence invited from college educated girls around 25 for a 32 yr. 5'8", MBBS (Guntur), Master's in Public Health (Buffalo) in academic circle, Joining residency in July. Marriage before the end of summer. Write to P.O.Box 487, Throngsneck Stn. Bronx, NY 10465.

**F9101223:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician and painter from settled gentleman. Caste or region no bar. Pl.w.r.t.following address

**F9102232:** Parents invite alliance from Telugu Brahmin Professionals for daughter 27, employed professional, Canadian Czn. Pl.w.r.t.address below.

**F9103241:** Correspondence invited from US PR/CT gentlemen for a fair,28 yr, 5'5", BA,Diplomate in Tourism, Air Ticketing, Swith board operating girl. Presently working in India. Atreya gothra, Aswini nakshatra. Pl.w.r.t. the flg. address.

****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

-----------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

****************************

"అదేమిటబ్బాయ్! మేకప్ అంతా వేసి లిప్‌స్టిక్ వేయడం మర్చిపోయావ్? డైరెక్టరుగారు కసురుకున్నారు" అంది సూర్యకాంతం.

"మర్చిపోలేదమ్మా. వేయడానికి అవకాశం దొరక్క" అని మూల్గాడు భద్రయ్య.

** ** **

కవల పిల్లలతో కురుక్షేత్రంలా వున్న రాజసులోచన ఇంటికి వచ్చి. "పాపం! మీకు ఇంట్లో కాస్తయినా ప్రశాంతత వుండదనుకుంటాను. పోనీ, మా ఇంటికొచ్చి కూర్చోండి అప్పుడప్పుడు. మాకు పిల్లాజెల్లా ఎవరూ లేరుగా?" అని సానుభూతి చూపింది జమున.

వెంటనే రాజసులోచన అందుకొని "వస్తూ వుంటాం కాని, పాపం మా కోసం మీరు మరీ మడికట్టుకో వద్దు స్మీ!" అని నమస్కరించింది.

** ** **

'పాతాళభైరవి' సినిమా చివరలో డింభకుడు (పద్మనాభం) మరణించే సన్నివేశం ఒకటుంది. రిహార్సల్స్‌లో పద్మనాభం పడివున్న (సీను) తీరు చూసి దర్శకుడు కె.వి. రెడ్డి "ఇది మరణ దృశ్యం కదా- ఇందులో విషాదం బదులు చిరుహాసం కనబరుస్తున్నావేమిటి? వచ్చిపోతున్నప్పుడు ఎవరైనా నవ్వుతారా- విచారంతో వుంటారు కాని" అన్నారు.

అందుకు పద్మనాభం ఇలా అన్నాడు:

"సార్! మీ దర్శకత్వంలో నటించడానికి ఒక్క అవకాశం లభించినా చాలు- అలా ధన్యులైన వారెవరైనా మరణాన్ని సైతం చిరునవ్వుతోనే ఆహ్వానిస్తారు సార్!"

** ** **

'బందిపోటు దొంగలు' షూటింగుకు హాజరవడానికి హైదరాబాదుకు హడావుడిగా రాజబాబు బయలుదేరబోతూ పాండీ బజార్‌లో కారు ఆపి, దిగి ఒక కొట్టులోకి వెళ్ళి "ఒక మంచి సూట్‌కేసు నాకు కావాలి" అన్నాడు.

"ఉండండి ఇస్తా. ముందు ఈయనకు సోపులేవో కావాలట. ఈయన్ని పంపించాక మీకు సూట్‌కేసులు చూపిస్తాను" అన్నాడు కొట్టతను.

"టయంలేదు. నేను అర్జంటుగా ఆ సూట్‌కేసుతో ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ను అందుకోవాలి" అన్నాడు రాజబాబు.

"బలేవారండీ మీరు. ట్రెయిన్ను అందుకునేంతటి సూట్‌కేసు మా దగ్గరెక్కడుందీ?" అన్నాడట ఆ కొట్టతను అమాయకంగా!





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

*Subject to RBI regulations

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1, Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# TRAVEL IN GROUPS
# DATES ARE RESERVED
## BY
First Call - First Travel

## SINGAPORE AIR
## BRITISH AIR

| | | | | |
|---|---|---|---|---|
| DELHI | JUNE 14 | TO | AUG. 29 - | SQ |
| | MAY 11 | TO | JUNE 30 - | SQ |
| BOMBAY | JUNE 17 | TO | AUG. 29 - | SQ |
| | MAY 10 | TO | JUNE 30 - | SQ |
| | MAY 16 | TO | JULY 2 - | BA |
| MADRAS | JUNE 16 | TO | AUG. 26 | SQ |
| | MAY 11 | TO | JUNE 29 | SQ |
| | JUNE 13 | TO | AUG. 27 - | BA |

**PLEASE CALL IN EARLY BY NO LATER THAN MARCH 1. - P. S.**

EXTENDED.

PLEASE CALL

ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666
**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles Coins
Chains Bars
Rings Kadas
Necklaces

We specialize in
**MAIL ORDER AND EXHIBITION SALES**
*Call for details on venue and time for*
EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

1. Horses are classified on their breeds : "Hot blooded", "Warm Blooded" and "Cold blooded"-description not related to temparature, but to origin Examples are : Hot blooded are 'Arabic', 'Thoroughbred', 'Anglo-arab', etc. These are strong, courageous and fiery animals, and most race horses are from this group. Cold blooded are big draught horses, farm workers, load-haulers, "strong and docile"; examples are Shires, Percherns etc. Warm-blooded are mixture or crossbreeds of these "hot" and "cold" bloods and examples are "Standardbreed", "Quarterbreed", "Oldenberg" etc. The term "Halfbreed" means a cross between a "thoroughbred" and a native pony.
2. Horses are measured by both height and weight. Height is measured by "hh" (hands high)-from the ground to the withers, a point between the shoulder blades on the back. A 'hand' is the average width of man's hand ( 4").
3. Horsepower is a unit of power used in the foot-pound-second system of units. Power is the rate at which work is done. 1 hp is equal to 550 foot pounds per second. For a motor vehicle, the hp can be calculated from the rate of the work of the pistons. Some of this power is used to overcome the friction inside the engine, while the rest drives the vehicle.
4. Usual life span is 30 years, but some well-bred ones, have lived upto 60 years. The average gestation period is 11 months. Avg. no. of colts:6
5. The heaviest horse was "Brooklyn Supreme" with 3200 lbs and 6'6" height. Firpon was 7'1" and 2976 lbs weight. Falabella breed of Shetland ponies weigh about 40-80 lbs and 15-30" height.
6. Most male horses (stallions) have 40 teeth while female horses (mares) have only 36 teeth. Most colts are born with some teeth.
7. The eyes can independently move in all directions, even in opposite directions at the same time. That's why the eyes are covered partially in racing, harness racing etc, so that they can see only in one direction.
8. The only truly wild horse still in existance are "Przewalski"s horses, a stocky brown animal, living in small groups in the plains of central Asia
9. Exactly when they were domisticated is not known; but either Chinese or Indians (Asian) were considered as the first. While Chineses vases of 3500 BC show harnessed and ridden horses, the Vedas of Indian literature written perhaps much earlier, describe horse-ridden warriors and horse sacrifices as well as horse-chariots etc.
10. Other than those mentioned in Q 8, there are many 'wild' horses in many parts of USA (e.g. Arizona) Africa, Australia and even in Asia. These are called, mustangs and were in reality, domesticated horses which have 'run away' from their owners into wild and went back to their wild life.
11. Although most countries sell horsemeat in their local shops, France is the best consumer. In Tibet it is forbidden meat.
12. The age and health of the horse is determined by the number of teeth !
13. The way the horse is built (the hind legs are much stronger, with bigger muscles, and bigger bones) makes the front ankles comparatively weaker, especially while racing and carrying a weight (like a jockey). Amongst the race horses, breaking any ankle literally ends their career !
14. No ! There are no green or blue horses, even amongst the crossbreeds !
15. Most Arabian horses are 100% white and are noted for their elegance, speed and sprint. The 'thoroughbred' horses are counted as the most 'successful invention of the horse world, dating back as much as 300 years ago !
16. Clydesdales are tall, heavy and very useful for agricultural work and have a profusion of feathers on their heels. They are not race-horses.
17. Horse-racing and horse riding has started in BC, but betting and conducting racing in any organised way, first, in NY state in 3/1668 !
18. Kentucky Derby, Preakness Stakes and Belmont Stakes. First won by Sir Barton in 1919, later by Gallant Fox, Omaha, War Admiral, Whirlaway, Count Fleet, Secretariat, Seattle Slew, Affirmed, Citation, Assault etc
19. Kentucky Derby, run annually at Churchill Downs, Louisville, KY -1875.
20. The longest recorded horse race was one of 1200 miles in Portugal, won by "Emir", an Egyptian Arabian thoroughbred.

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

CHILDREN/: DATE OF BIRTH ________ ________

________ ________

________ ________

ADDRESS: ________ No. Street

________ City State/Zip Code

PHONE: ________ Home ________ Office

OCCUPATION: ________ Member's ________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:________

============================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

--------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:________________
Address:________________

City/State/Zip Code________________

# అంకితం

— బి.ఉమామహేశ్వరి

"ఆడదిగా పుట్టడం కంటే అడవిలో మానై పుడితే మేలు" ఆ మాటలు సీతాలక్ష్మి చిన్నప్పుడే వింది.

సీతాలక్ష్మి తండ్రికి ఒక బట్టల షాపూ, ఊళ్ళో పలుకుబడీ వున్నాయి. అయినా సీతాలక్ష్మికి ఎనిమిదో ఏటనే పెళ్ళి జరిగిపోయింది.

అలాంటి సీతాలక్ష్మికి పద్దెనిమిదో సంవత్సరం వచ్చింది.

ఒకనాటి మధ్యాహ్నం సీతాలక్ష్మి తండ్రి ఎవరి మీదనో కేకలు వేయడం వింది. వంటింట్లో పని వదిలేసి వచ్చి చూసేసరికి నడికాలం దాటిన ఒకామె ఆప్యాయంగా సీతాలక్ష్మిని దగ్గరకు తీసుకొని తలను నిమిరింది. ముఖాన్ని అరచేతుల్లో వుంచుకొని ముద్దు పెట్టింది.

సీతాలక్ష్మి తండ్రి రెట్టింపు కేకలు వేస్తూ "మేనల్లుడన్న అభిమానంతో పసికందునిచ్చి పెళ్ళి చేశాను. ఇలాంటి వాడని తెలగానే నా బిడ్డ గొంతు చేజేతులా నేనే పిసికేసేనని తెలుసుకున్నాను" అంటూ ఇంట్లోకి వెళ్ళేడు.

అలా వెళ్ళిపోతున్న సీతాలక్ష్మి తండ్రితో వచ్చినామె "అదేటన్నా అంతేసి మాటలు! ఆశీర్వదించవలసిన నువ్వు అలా శపించకు" అంది.

సీతాలక్ష్మి తండ్రి అదేమీ వినిపించుకోలేదు. ఇంట్లో వున్న సీతాలక్ష్మి బట్టల పెట్టె తెచ్చి పడేసి వచ్చినామె ముఖమన్నా చూడకుండా వెళ్ళిపోయాడు.

వచ్చినామె తన ముందు పడేసిన పెట్టె పట్టుకొని "పదమ్మా! మనింటికెళ్దాం. పద పద" అంటూ తొందరచేసింది.

"మనిల్లు?!" అంటే ఇంకే ఇల్లో తెలీక సీతాలక్ష్మికి ఏడవాలనిపించింది. ద్వార బంధాన్ని ఆనుకొని నిలబడ్డ తల్లి వేపు చూస్తే తల్లి చూపులు నేల చూపులై పోయాయి. తమ్ముళ్ళిద్దరూ ఆమెని చూడకుండా ఒకరి తరవాత ఒకరు తండ్రి వెళ్ళిన వైపు వెళ్ళిపోయారు.

సీతాలక్ష్మికి అప్పుడు తెలిసింది–పుట్టి పెరిగి అంతవరకూ వుంటున్న ఆ ఇల్లు తనది కాదనీ, వేరే ఇల్లేదో తనకుందనీ - ఆ ఇంటికి ఇప్పుడు రమ్మని పిలుస్తున్నది తన మేనత్తనీ, వెళ్తున్నది తన భర్తతో కాపురానికనీ తెలిసిపోయింది.

అత్తతో వెళిపోతూ ఆఖరిసారిగా అంతవరకూ వుంటున్న ఇంటినీ కన్న తల్లినీ చూద్దామని ఆశగా చూసింది.

ఇల్లు తప్ప తల్లి కనబడలేదు.

ఇంతవరకూ ఆ ఇల్లూ ఇంట్లోని వారూ తన వారనుకుంది. ఇప్పుడు ఏమీ కారని తేలిపోగా ఆ ఇంటికి మరి రాకూడదని నిశ్చయించుకుంది.

అప్పుడు ఆమె కళ్ళనిండా కన్నీరే! వెచ్చని కన్నీరే!

ఆ రాత్రి సీతాలక్ష్మి మేనత్త ఇంట్లో హడావిడి! చిన్నప్పుడు అదెప్పుడో "అదుగో సీతా! నీ మొగుడు" అని ఎవరో ఆట పట్టించినప్పుడు చూడబోయి సిగ్గుపడి పోయింది.

ఆనాటి ఆ మాట నిజమై ఆ రాత్రి మొదటి సారి "అతనితో ఒంటరిగా వుండాలి" అన్నమాట జ్ఞాపకం వచ్చి సీతాలక్ష్మికి భయంవేసి ఏడవబోయింది. ఏడవడానిక్కూడా అవకాశం లేకుండా భర్త తన ముందు నిలబడ్డం గమనించింది. తనవేపే సూటిగా చూస్తున్న భర్తను చూడలేక చుట్టూ చూసింది.

కిరసనాయిలు బుడ్డీ దీపం కుదురు మీద వెలుగుతోంది. రేకుమాసి తుప్పపట్టిన ట్రంకు పెట్టెలు రెండు ఒక మూల వున్నాయి. పుస్తకాలు కుదురు పక్కన చాలా వున్నాయి. అవి మాత్రమే బాగున్నాయి గానీ మిగిలిన ఏ వస్తువూ ఆ ఇంట్లో చూడ్డానికి బాగులేవు.

చూడగానే పేద ఇల్లని ప్రతి వస్తువూ చెబుతుంది. ఒకప్పుడు పెద్దగా వుండి ఇప్పుడు పేదగా అయిపోయినందుకు తండ్రి అలా దెబ్బలాడేడనీ తన వాళ్ళెవరూ రాలేదనీ తెలుసుకుంది. భర్త సీతాలక్ష్మిలోని భావాల్ని గ్రహించినట్టుగా "సీతా! నాకు నువ్వే ఆస్తి! నీకు నేను! అంతే" అని ఆప్యాయంగా చుట్టుకున్నాడు.

సీతాలక్ష్మి కళ్ళ నుండి ధారగా కన్నీరు! చాలాసేపటి తరువాత భర్త కన్నీరు తుడుస్తూ "ఇలా ఈ రోజు కలిశాం. ఇలాగే కలిసి వుందాం" వెళ్ళిపోయినంతవరకూ!

తెల్లగా తెల్లవారిన తరువాత వీథిలోని వాళ్ళు చాలా మంది వచ్చారు.

"సారె, చీరా, ముద్దూ ముచ్చటా లేకుండా ఇదేం చోద్యం తల్లీ. ఎక్కడాచూడలేదు. ఎప్పుడూ వినాలేదు" అన్నారు.

సీతాలక్ష్మి ఆ మాటలు వింది. ఆ తరవాత అత్త మాటలు వింది.

"మనిషి ముఖ్యం కానమ్మా మర్యాదలకేటుంది? ఎంత తెస్తే ఏం వుండిపోతుంది. మీకు తెలుసు కదా. అంత బంగారం, అన్ని భూములూ ఆస్తీ ఏమైంది? ఎలాగైపోయింది. మీరే చూశారు గదమ్మా - నా బిడ్డడి కష్ట సుఖాలకు ఆ వచ్చిన బిడ్డ నిలబడితే అంతకంటే ఏం కావాలి?" అంది.

అత్త మాటలు విన్న సీతాలక్ష్మికి కన్నీరు కట్టలు తెంచుకుంది. ముఖం కడుక్కునే నెపం మీద కారుతున్న కన్నీరు కనబడకుండా నీళ్ళు చాలాసేపు పోసుకుంది.

కాలం పేదతనం కనిపించనీకుండా వెళ్ళిపోతోంది. సీతాలక్ష్మికి మొదటి కాన్పు కనబడింది. అమ్మగారు పిలవడానికైనా వస్తారని ఆశపడింది. రాలేదు! మళ్ళీ వీథి వాళ్ళ మాటలు - ఆ మాటలకు అత్త సమాధానం.

"నాకెవరున్నారమ్మా? ఆడబిడ్డ లేనిదాన్ని! నా బిడ్డ ఒకటే, నా అన్న బిడ్డ ఒకటేనా? దానికి పురుడు పోయడం నాకు దొరికిన అదృష్టం."

ఆ మాటలకు సీతాలక్ష్మి తల్లినీ, తండ్రినీ, తమ్ముళ్ళనీ తలుచుకొని ఏడ్చింది. అత్త మాటలకు పేగులు మెలిపడగా కారుతున్న కన్నీరు తుడుచుకోకుండా వుండిపోయింది.

కాలం ఇప్పుడు మామూలుగా వెళ్ళకుండా మలుపు తిరిగింది! సీతాలక్ష్మి భర్తకు రెండు మాసాలుగా జీతం లేదు.

సమ్మె! సీతాలక్ష్మికి నిండు నెలలు!

భర్త సంఘాలని తిరుగుళ్ళు! రాత్రుళ్ళు రాతలు.

గంజీ–మెతుకులు! ఒక్కోసారి మంచినీళ్ళు.

ఒకనాటి ఉదయాన సీతాలక్ష్మి అత్తయ్య నిలువునా విరుచుకుపడిపోవడంతో సీతాలక్ష్మి లేవనెత్తలేక కేకలు వేసింది.

కేకలు విని వీథిలో నలుగురూ వచ్చి చూసి మంచం మీదకి చేర్చారు. అత్తకు ఏం జరిగిందో తెలుసుకుందామని అటూ ఇటూ తిరుగుతూ సీతాలక్ష్మి పడిపోయింది. ఆ నలుగురే నవ్వుతూ సీతాలక్ష్మిని మంచం మీదకి చేర్చి మళ్ళీ నవ్వుకున్నారు.

కడుపు నొప్పితో వీథి అరుగు మీద అత్త మెలికలు తిరిగి పోతోంది! పురిటి నొప్పులతో సీతాలక్ష్మి బాధపడుతోంది.

వర్షం! పూరింటి కప్పు కన్నాల్లో నుండి వర్షం!

ధారలు ధారలుగా వర్షం.

కారుతున్న పూరింటిని చూసి వీథి వాళ్ళు రెండు గొడుగులు తెచ్చారు.

రెండు గొడుగుల కింద రెండు రకాల బాధలు. కన్నీటి ధారలూ వర్షపు ధారలూ కలగలిసిన నీటి చారలు.

సీతాలక్ష్మికి బిడ్డడు పుట్టేడని నాటు మంత్రసాని సంతోషంగా వీథి అరుగుమీదకి వచ్చి చెప్పినప్పటికే అత్త ప్రాణాలు పోయేయని వీథి వాళ్ళ ఏడుపులు - అంత బాధలోనూ సీతాలక్ష్మికి వినబడ్డాయి.

బిడ్డని చూసిన ఆనందబాష్పాలూ, మేనత్త చనిపోయిందన్న ఏడుపు కన్నీరూ–సీతాలక్ష్మి కళ్ళ వెంట కన్నీటి కాలువలు.

చాలాసేపటి తరవాత సీతాలక్ష్మి తండ్రి వచ్చేడు! పలకరించబుద్ధి పుట్టలేదు. ప్రాణం లేని మేనత్త శరీరం అలాగే వుంది. అది గమనించిన వీథి వాళ్ళు మరి ఎవరి అవసరం లేకుండా మిగతా పని పూర్తి చేశారు.

ఈ సంఘటన జరిగిన మూడో రోజున భర్త ఇల్లు చేరుకున్నాడు. సీతాలక్ష్మి భర్త ముఖంలోకి చూసింది. కళ్ళంట మళ్ళీ ధారలు ధారలుగా కన్నీళ్ళు.

సీతాలక్ష్మి కన్నీళ్ళు తుడుస్తూ అతను "లాభం నష్టం ఈ రెండు మాత్రమే చూస్తున్న ప్రస్తుత పరిస్థితిలో అన్ని సంబంధాలూ ఇలాగే వుంటాయి. మనం చూస్తున్న ఈ మనుషులు మాత్రమే కారు. మరో లోకం వుంది. అది చాలా మంచి లోకం. మంచినే అక్కడ చూస్తాం తప్ప మరేదీ అక్కడ కనబడదు" అన్న భర్త మాటలు విన్న సితాలక్ష్మికి మంచి తనముందే నిలబడి తనతోనే మాటాడుతున్నట్టుగా అనిపించి పులకించిపోయింది.



పురిటి స్నానం అయిన మర్నాడు పక్కింటి పెద్దమ్మ వచ్చి తల దువ్వి చిక్కులు తీస్తూ —

"ఒసే సీతా! మీ అత్తలాటి మంచి మనిషిని చూడలేదని నేను చెప్పడం కాదే! ఊరు ఊరంతా చెప్పడం విన్నాను. నా కళ్ళతో చూశాను. సరి ... మీ అత్త ప్రాణాలు సరి ... సరి...! అలాంటి సమయంలో అందరం మీ అత్త ముఖంలోకి చూస్తూ ఏడుస్తున్నాం. అంతకంటే ఏం జేస్తాం?! మీ అత్త చుట్టూ చూసింది. 'నా బిడ్డ ఏడీ? ' అని నన్నే అడిగింది. అప్పటికి మీ ఆయన రాలేదు. ఆశగా మరోసారి చూసి, అదుగో ఆ మూలకేసి వేలు చూపింది. నేను చూశాను. అక్కడ ఆవిడ నిత్యం పూజచేసే దేవుని పటాలు కనిపించాయి. మీ అత్త అతి కష్టం మీద సత్తువంతా కూడదీసుకొని 'నా కోడలికి నేను మిగిలించి ఇచ్చింది అదే! నిత్యం నేను చేసే పూజ నా కోడల్ని చెయ్యమని చెప్పమ్మా! ఏది ఏమైనా ఇల్లు నిలబడుతుంది. ఇదే ... ఈమాటే తప్పక చెప్పమ్మా! ఆ పూజ మాత్రమే నేను నా కోడలికి మిగించిన ఆస్తి' మరి మాట్లాడలేకపోయింది. వేలకి అలాంటి మనుషులుండరే సీతా అంటూ పెద్దమ్మ కన్నీరు కార్చింది.

సీతాలక్ష్మి కళ్ళు సెలయేళ్ళయేయి! పెద్దమ్మ ఆ మాటలు చెప్పి కొద్ది రోజులైనా కాలేదు—

పోలీసులు వచ్చారు. ఇంట్లోని ప్రతి మూలా వెతికారు.

సీతాలక్ష్మి ఆలోచించబోయి అర్థంకాక అలా వుండిపోయింది.

తరువాత ఇద్దరు పిల్లలు పుట్టారు. పుట్టిన ముగ్గురు పిల్లలూ పెరిగి పెద్దయినా కాలేదు.

భర్తని జైల్లో పెట్టారని తెలిసింది.

ఆమెకి లోకం చీకటైపోయింది. అంతా అయోమయంగానూ, అగమ్య గోచరంగానూ కనిపించింది. ఆడదిగా తన జీవితం ఎట్నుండి ఎటు మారుతుందో తెలుసుకోవాలని ప్రయత్నించి తెలుసుకోలేకపోయింది.

ఇల్లెలా గడుస్తుందో బిడ్డల్ని ఎలా పెంచాలో ఏం చెయ్యాలో తెలియక ఇంకేమీ తోచక సీతాలక్ష్మి భర్తని చూద్దామనుకొని బయల్దేరింది.

భర్తను చూద్దామని వచ్చిన సీతాలక్ష్మితో జైలు అధికార్లు "నీ భర్తను నువ్వు చూడ్డానికి వీల్లేదమ్మా" అనేశారు.

అది విని ఇంటికి తిరిగి వచ్చిన సీతాలక్ష్మి మరేమీ ఆలోచించలేక - అత్త చూపిందని పెద్దమ్మ చెప్పిన దేవుని పటాల ముందు పడిపోయింది.

ఆ క్షణం నుండి సీతాలక్ష్మి ఆ ఇంటికీ పూజకీ అంకితం అయిపోయింది.

ఇంక దేనికో అంకితం అయిపోయిన భర్త కోసం అలా ఎదురు చూస్తూనే వుంది.

●

---

## తెలుగు రుబాయీలు

— తిరుమల శ్రీనివాసాచార్య
హైదరాబాద్
ఆం.ప్ర.

కామధేనువా అది? కాదు కాదు
కల్పవృక్షమా అది? కాదు కాదు
సోయగాల పరిమళాల గరికసుమా!
కోర్కెలన్ని తీర్చునా? లేదు లేదు.

పక్కనుంచి బస్సులెన్నొ పోతున్నై
పోలీసుల వాహనాలు పోతున్నై
నడిరొడ్డున పస్న దున్నపోతులు మాత్రం
నరుల భయం చూసి నవ్వి పోతున్నై.

"మనమంతా సమానం భూతలమందు
పెద్దా చిన్నా లేదు ప్రజాస్వామ్యమందు"
ఈనాటి ఈ సంఘం ప్రతి రంగంలో
కులమేదని అడిగితే ఏమని అందు ?

భగత్‌సింగ్ ప్రజ్వలనం దేనికి ?
అల్లూరి మహాహవం దేనికి ?
స్వేచ్ఛా వీరులు యజ్ఞం చేశారు
యజ్ఞ ఫలం ఎవరికి ? దేశానికి.

ఒకని కష్ట ఫలాన్ని ముట్టవద్దురా
దోపిడిని ఎవడూ తలపెట్టవద్దురా
కష్టపడని వ్యక్తికి లక్షలనిచ్చే
లాటరీల జాతరలు బలేముద్దురా .

ధనువుంది బాణముంది విలుకాడేడి ?
వీణ ఉంది గేయముంది వైణికుడేడి ?
జనముంది ధనముంది ఎక్కడ దాత ?
పని ఉంది ప్రజ ఉంది నాయకుడేడి ?

ఈ చేతికి తెలుసులే రాళ్ళు చెక్కడం
ఈ కాళ్ళకు తెలుసులే ముళ్ళు తొక్కడం
రంగులేసి ఓ మనిషీ! బొంకకు
ఈ గుండెకు తెలుసులే గొంతు నొక్కడం.

ఉరికంబా లెక్కింది ఎవ్వరికోసం ?
చెరసాలల మ్రగ్గింది ఎవ్వరికోసం ?
బ్రతుకును కర్పూరంలా వెలిగించాలి
మానవ తిలకుల తపస్సు ఎవ్వరికోసం ?

మలచినావు ప్రతి ఊరిని కొత్త గ్రంథమాలికగా
వెలిగినావు ప్రతి క్షణం పరిశోధనజ్వాలికగా
సురవరం ప్రతాపరెడ్డి ! సుధీమణీ ! సుకవీ !
పలికినావు మూగ తెలంగాణాకే నాలికగా.

న్యూజెర్సీ కథల పోటీలో 150/-లు గెలుచుకున్న రచన

# చిన్న చేపలు

సమాజంలో పైవర్గం కింది వర్గాన్ని దోపిడీ చెయ్యడం ఎంత వాస్తవమో, ఏ వర్గానికి చెందిన వాళ్ళు ఆ వర్గంలోనే దోపిడీ చెయ్యబూనుకోవడం కూడా అంతే నిజం!

ఆ దినం పొద్దు పుట్టగానే గొంతులో ఇన్ని కాఫీ నీళ్ళు పోసుకుని కోళ్ళను తిప్పలాడసాగినాడు రామప్ప. వాటిని పేటలో అమ్మి నూరో నూటా ముప్పై రూపాయలో వస్తే, ఆ డబ్బుతో సమితి ఆఫీసుకు పోయి సబ్సిడీ బోరుకు ప్రయత్నించాలని అతని ఆలోచన.

గుడ్లు పెట్టే కోడి కేర్ కేర్‌మంటూ ఒదిగి ఒదిగి పరుగెత్తుతూ తొందరగానే దొరికిపోయింది. మిగిలిన రెండు పుంజు కోళ్ళూ గంట సేపు సతాయించిగానీ రామప్ప చేతికి చిక్కలేదు.

వాటి కాళ్ళని నార పాసల్తో కట్టేసి ఇంట్లో ఒక మూల పడేసినాడు. అవి కొక్కొక్కొ అంటూ గుడ్లు మిటకరిస్తూ భయంతో ఆయాసంతో రొప్పుతుంటే ముద్ద తినడం ముగించి, బీడీ అంటించినాడు.

ఒకసారి బీడీని దమ్ముపట్టి పీల్చి పొగను గాల్లోకి ఊది భార్య ముఖంవైపు చూసినాడు. భార్య చూపులు గుడ్ల కోడి మీదే తచ్చాడుతున్నాయి. ఆయమ్మ ఏడు నెలల గర్భిణి. అతనికి డాక్టరు మాటలు గుర్తుకు వచ్చినాయి.

"నీ భార్య చాలా బలహీనంగా వుంది. శరీరంలో రక్తం లేదు. పైగా ఆయమ్మ ఉత్తమనిషి కూడా కాదు. జాగ్రత్తగా చూసుకోవల్ల. దినానికి ఒకటి పచ్చి కోడి గుడ్డు తాగిస్తే మంచిది."

కానీ ఏం చేస్తాడు? యాభయ్యో నూరో ముట్ట చెబితే తప్ప సబ్సిడీ బోరు అప్లికేషను మీద బి.డి.ఓ. సంతకం పెట్టడు. బోర్ వేయించుకోకపోతే ఎండిన బావిలో నీళ్ళు పడవు. ఆ యాభయ్యో నూరో డబ్బులు తనకు ఎక్కడి నుంచి వస్తాయి? అందుకే ఇంట్లో వున్న కోళ్ళని అమ్మక తప్పడం లేదు.

చేతులూ కాళ్ళూ కట్టె పుల్లల్లా మారిపోయి, దవడలు బైటికి పడేటట్లు ముఖం లోనికి పీక్కుపోయి, ఒంట్లో ఒక్క చుక్క రక్తం లేనట్లు తెల్లగా పాలిపోయి ఏదో విచిత్ర ప్రాణి మాదిరి కనిపించే భార్యను చూసి ఒక నిట్టూర్పు విడిచినాడు.

ఆ దినం పేటకుపోయి వీధి వీధీ తిరిగి తిరిగి సాయంత్రానికి కోళ్ళన్నీ అమ్ముకొని జేబులో తొంభై రూపాయల డబ్బుల్తో తిరిగొచ్చినాడు రామప్ప. రాగానే ఒక గుడ్డు భార్య చేతిలో పెట్టినాడు.

"ఎక్కడిది?" అని అడిగింది.

"సరిగ్గా అమ్మే ముందు గుడ్డు పెట్టింది కోడి. వాళ్ళకు కోడినిచ్చి గుడ్డును జేబులో పెట్టుకుని వస్తి" అన్నాడు నవ్వుతూ.

"ఫరవాలేదులే! ఆ మాత్రం తెలివన్నా వుంది" అన్నదామె విరక్తిగా.

అతని మనసు చివుక్కుమంది. తన నిస్సహాయత మీద తనే గొణుక్కున్నాడు.

ఆ రాత్రి ముద్ద తిని, పోయి శెట్టి అంగట్లో కూర్చుని వివరాలు కనుక్కోవడం మొదలు పెట్టినాడు రామప్ప.

"నేను ఎప్పుడూ మండలాఫీసుకు పోయినవాన్ని కాను. అక్కడ ముందుగా ఏ క్లర్కును కలుసుకోవల్ల? వాళ్ళు దుడ్లు అడిగితే ఎంత ఇయ్యల్ల? దుడ్లు చేతిలో పెడితే వ్యవహారమంతా వాళ్ళే చూసుకుంటారా; లేకపోతే నన్ను గూడా బీడీఓ దగ్గరికి పిల్చుకొని పోతారా? పెద్ద ఆపీసర్లతో మాట్లాడల్లంటే నాకు కాళ్ళూ చేతులూ ఒణుకుతాయే! ఎట్లబ్బా చేసేది?" అంటూ విచారించడం మొదలు పెట్టినాడు.

శెట్టి ఒక ఉపాయం చెప్పినాడు.

"మన వెంకట్రామయ్య కూడా రేపు అదే పనిమీద సమితి ఆఫీసుకు పోతానని చెప్పినాడు. ఒక పని చెయ్యి. ఆ దుడ్లు వెంకట్రామయ్య చేతిలో పెట్టి అతని పనితో పాటు నీ పని కూడా జరిపించుకుని రమ్మని అడుగు" అన్నాడు.

ఇంతలో వెంకట్రామయ్య రానే వచ్చినాడు. మనిషి నల్లగా బక్కపల్చగా వుంటాడు. గుంటకళ్ళు! కణతల్లోంచీ ఉబ్బెత్తుగా బైటపడే నరాల నిండా తెలివి ప్రవహించిపోతున్నట్లుగా వుంటాడు.

"నువ్వు మా వర్తకుల్లో పుట్టాల్సినవానివి వెంకట్రామయ్యా" అంటుంటాడు శెట్టి అప్పుడప్పుడు నవ్వుతూ.

శెట్టి అడగమన్నట్లుగానే అడిగినాడు రామప్ప. ముందు వెంకట్రామయ్య ఒప్పుకోలేదు. తరువాత బలవంతం మీద మాత్రమే ఒప్పుకుంటున్నట్టు కన్పించినాడు. అప్పుడు ఒక మాట కూడా అన్నాడు.

"చూడు రామప్పా! నా పనితోపాటు నీ పని కూడా చేసుకొస్తాను. కాని నా పక్కన నువ్వు వుండల్ల. ఎందుకంటే నీ అప్లికేషను మీద సంతకం పెట్టేదానికి ఆఫీసు వాళ్ళు ఎన్ని దుడ్లు అడుగుతారో ఏమో! నీకూ ఆఫీసు వాళ్ళకూ మధ్య దుడ్లు దిగమింగినాననే అపవాదు మాత్రం నాకు రాకూడదు" అని!

"ఛఛ! ఎంత మాట వెంకట్రామయ్యా! నాకు నీమీద ఆ మాత్రం యిశ్వాసం లేదనుకుండావా? నా ముఖానికి ఆపీసర్లతో మాట్లాడేది ఎట్లో తెలిసి సస్తే కదా! ఉత్త మొరటునాకొడుకుని. ఇంక నేను వచ్చి కూడా లాభమేముంది! నువ్వే పోయిరాపో అప్పా!" అంటూ డెబ్బయి అయిదు రూపాయిలు చేతిలో పెట్టినాడు.

వెంకట్రామయ్య సమితి ఆఫీసుకు పోయినాడు. క్లర్కుకు నాలుగు డబ్బులు విదిలించినాడు. బిడిఓ దగ్గరికి పోయి నమస్కారం పెట్టి వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడినాడు.

ముందుగా రామప్ప అప్లికేషను ఇచ్చినాడు. అప్లికేషనులో వివరాలు సరిగా పొందుపరచలేదు అన్నాడు బిడిఓ. వెంకట్రామయ్య లౌక్యంగా నవ్వుతూ యాభై రూపాయలు అప్లికేషను కింద పెట్టినాడు.

"వివరాలు సరిగానే వున్నాయి కానీ అప్లికేషను నలిగిపోయింది. ఇంకొకటి రాసుకురాపో!" అన్నాడు. వెంకట్రామయ్య అదే నవ్వును ముఖంలో ప్రదర్శిస్తూ మరో ఇరవై రూపాయలు పెట్టినాడు అప్లికేషను కింద. ఆఫీసరు దొంగ నవ్వు నవ్వుతూ సంతకం పెట్టి, "క్లర్కు దగ్గరికి పోయి సీలు వేసుకో" అన్నాడు.

"మా ఊర్లో ఇట్లాంటివి ఇంకా ఏడెనిమిది అప్లికేషను ఫారాలు వున్నాయి సార్" అన్నాడు.

"తీసుకురా! మార్చి దాటితే ఫండ్స్ వెనక్కు వెళ్ళిపోతాయి" అన్నాడు అధికారి.

తన అప్లికేషను ఫారాన్ని టేబుల్‌మీద పెట్టినాడు వెంకట్రామయ్య.

"ఇది ఎవరిది" అన్నట్లు ప్రశ్నార్థకంగా చూసినాడు బిడిఓ.

"ఇది నాది సార్. దయ చూడండి" అన్నాడు, నవ్వుతూ.

"ఆ ఎనిమిది అప్లికేషనుఫారాలూ నువ్వే తెస్తావా?" అన్నాడు వెంకట్రామయ్యను తన నమ్మకస్థులైన బ్రోకర్ల జాబితాలోకి చేర్చుకుంటూ.

"నేనే తెస్తాను సార్" అన్నాడు.

"ఊఁ! కానీ! స్వామి కార్యంలో స్వకార్యం" అంటూ నవ్వుతూ డబ్బులేమీ తీసుకోకుండానే అప్లికేషను ఫారమ్‌లో సంతకం పెట్టి పంపించినాడు ఆఫీసరు.

వెంకట్రామయ్య తిరిగొచ్చి రామప్ప దగ్గర మరో అరవై రూపాయలు వసూలు చేసుకున్నాడు; బిడిఓ డెబ్బై అయిదు రూపాయలకు ఒప్పుకోలేదు అని చెప్పి.

కొంత కాలానికి వెంకట్రామయ్య ఆరితేరిపోయినాడు.

మండలాఫీసు నుండి సబ్సిడీ పథకం కింద విత్తనాలో, యూరియానో, సూపర్ ఫాస్ఫేట్ లాంటి ఎరువులో పంపిణీ చెయ్యవలసి వచ్చినపుడు తన ఊరి వాళ్ళకూ బిడిఓకూ మధ్య మీడియేటర్‌గా పని చేసినాడు.

మా తోటల్లో కరెంటు స్తంభాలు నాటి నీళ్ళ పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చెయ్యాలని ఊర్లో ప్రజలు అర్జీ పెట్టుకుంటే- "తిక్క ప్రజలారా? ఇట్ల అర్జీలు పెట్టి కూర్చుంటే కరెంటు వచ్చేనా? సచ్చేనా?" అని రైతుల దగ్గర చందాలు పోగుచేసి ఆ డబ్బు చేతపట్టుకుని



— స్వామి

గుత్తికీ హైదరాబాదుకూ చిన్నా పెద్దా ఆఫీసర్ల చుట్టూ తిరిగినాడు.

తన ఊరిలో వున్న షెడ్యూల్డు తెగలకు బ్యాంకు ఋణాలు ఇప్పించి, ఆ ఋణాల్ని ఎగవేసే పద్ధతులు కూడా వాళ్ళకు బోధించి, వాటిమీద బ్యాంకులు ఇచ్చే సబ్సిడీలని మాత్రం తన వాటాగా వసూలు చేసుకున్నాడు.

వెంకట్రామయ్య దశ తిరిగింది. సర్పంచుకు కుడి భుజమయినాడు. మండలాధ్యక్షునికి సహచరుడు అయినాడు. ఊర్లోని ఓట్లలో అధిక శాతం ఇప్పుడు అతని చేతిలోనే వున్నాయి. ఒకప్పుడు అడ్డపంచె బనియనుతో తిరిగినవాడు ఇప్పుడు గ్లాస్కో పెద్ద పంచె కట్టి మల్లెపువ్వువంటి ఖద్దరు జుబ్బా ధరిస్తున్నాడు!

'తిక్కోని పెండ్లిలో తిన్నోడే బుద్ధిమంతుడన్నట్లు గవర్నమెంటు సొమ్మును ఎన్ని మార్గాల ద్వారా తినవచ్చో ఆ అన్ని మార్గాలూ తెలుసుకోవడానికి నిరంతరం బుర్ర ఖర్చుపెట్టి సాధన చేస్తుంటాడు వెంకట్రామయ్య. కృషితో నాస్తి దుర్భిక్షమ్!

ఆ ఏడాది కరువొచ్చి పంటలు పండక తట్టాబుట్టా సర్దుకుని భార్యాపిల్లల్ని వెంటబెట్టుకుని, కూలి కోసం రామప్ప బళ్ళారివైపు వలసపోతుంటే వెంకట్రామయ్యేమో రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గం సీటుకు టికెట్టు కోసం తన ప్రయత్నాల్ని ముమ్మరం చేస్తున్నాడు.

ఒకప్పుడు వెంకట్రామయ్య కూడా రామప్ప మాదిరి చిన్న చేపే! కానీ; ఇప్పుడు...? చిన్న చేపల్ని మింగి మింగి పెద్ద చేపగా మారిపోయినవాడు!! మరి కొంత కాలానికి వెంకట్రామయ్య తన పెద్ద చేప వర్గం నుంచీ తిమింగలం స్థాయికి ఎదిగినా ఎవరూ ఆశ్చర్య పోనవసరం లేదు. ఎందుకంటే అమాయకుడైన రామప్ప మాదిరి వెంకట్రామయ్య నమ్ముకున్నది తన రెక్కల కష్టాన్ని కాదు; బుర్రని మాత్రమే!

జీవితంలో ఎంతో పైపైకి వచ్చిన తన నేస్తగాడు వెంకట్రామయ్యను చూసి రామప్ప అసూయతో గొణుక్కుంటూ వుంటాడు- "కష్టపడేవానికి కాలం కాదిది" అంటూ.

కష్టపడకుండా డబ్బు సంపాదించే మార్గాలు సమాజంలో వున్నంతవరకూ చిన్న చేపలు కూడా పెద్ద చేపలూ, తిమింగలాల స్థాయిని అందుకోవడానికి ప్రయత్నిస్తూనే వుంటాయి. ఆ ప్రయత్నాలకు రామప్ప వంటి మరెన్నో చిన్న చేపలు బలి అయిపోతూనే వుంటాయి.

●

---

**న్యూజెర్సీ కథల పోటీలో రూ. 150/- లు గెలుచుకున్న రచన**

# పాదాభివందనం

– ముదిగొండ కౌముది

నాకెదురుగా చెట్టు క్రింద ఒక బిచ్చగాడు తన కుటుంబంతో కూర్చున్నాడు. ఆ రోజు అడుక్కొచ్చినదంతా పంచుకుని అందరూ 'భోజనం' చేస్తున్నారు. మధ్యలో నవ్వుకుంటున్నారెందుకో. నాకు కోపం వచ్చింది. ఈ మధ్య కాలంలో ఎవరు నవ్వినా నన్ను చూసే నవ్వుతున్నారనిపిస్తోంది. ఎవరేది మాట్లాడుకున్నా నా గురించే అనిపిస్తోంది. ఎవరు సంతోషంగా, తృప్తిగా కనిపించినా నాకు కోపం ఎక్కువైపోతుంది.

అందుకే వెంటనే లేచాను. పార్కు లోంచి ఇంటికి నడక సాగించాను. టైమ్ తొమ్మిదౌతోందేమో. నా దగ్గర వాచీ లేదు. ఎలక్ట్రిక్ లైట్లతో షాపులు కళకళలాడుతున్నాయి. ప్రపంచంలోని చీకటంతా నా మనసులో నిండినట్లనపించింది. అలవాటు ప్రకారం పుస్తకాల షాపు ముందు ఆగి 'ఎంప్లాయిమెంట్ న్యూస్' కొన్నాను. తర్వాత గుర్తొచ్చింది. నాకు ఈ రోజుతోనే అన్ని గవర్నమెంట్ ఉద్యోగాలకీ ఏజ్ బార్ అయిపోయిందని, తిరిగి ఇచ్చేస్తానంటే షాపు వాడు ఒప్పుకోడు. అది పుచ్చుకుని ఇంటికి చేరుకున్నాను. గేటు పాత వెదురుతో చేసింది కావడంతో కిర్రుమంటూ శబ్దం చేసింది. నులక మంచం మీద పడుకున్న నాన్న కళ్ళు తెరచి 'నువ్వేనా' అన్నట్లుగా ఓ సారి చూసి తిరిగి కళ్ళు మూసుకున్నారు. క్రింద కూర్చుని చిక్కుడు కాయలు ఈనెలు తీస్తున్న అమ్మ ఓసారి కళ్ళెత్తి చూసి తిరిగి తన పనిలో నిమగ్నమైపోయింది. తమ్ముడు లాంతరు పెట్టుకుని చదువుకుంటున్నాడు. బిల్లు కట్టకపోవడంతో ఈ మధ్య పవర్ సప్లై తీసేసారు. రాధ కనిపించలేదు. అడిగాను.

"ట్యూషన్లకెళ్ళింది నాయనా!" అంది అమ్మ, ఆ చెప్పటంలో నిరసన భావం వుంది. "పెద్దవాడివి నువ్వుండి నిండా పాతికేళ్ళు లేని పిల్ల సంపాదనతో ఇల్లు గడిపేలా చేస్తున్నావు" అన్న నింద వుంది. నేను భరించలేని మాట చెప్పాలంటే, 'నువ్వు చవటవి' అనే నిజం వుంది.

రాధ చాలా చురుకైనది. ఇంట్లో ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా అది బి.ఎ. మాథమేటిక్స్ చదివి ట్యుటోరియల్‌లో పాఠాలు చెప్తూ నాన్నగారు రిటైరయిన నాలుగేళ్ళుగా మమ్మల్నందర్నీ పోషిస్తోంది. అది మేనేజిమెంట్ లోనో, బిజినెస్‌లోనో అయితే మరింత సక్సెస్ అవుతుందని నా నమ్మకం - ఎందుకంటే దానికి తన పనులను ప్రయారిటీస్ ప్రకారం చేసుకోవటం తెలుసు. చాలా మెటీరియలిస్టిక్‌గా ఆలోచిస్తుంది. ఇంటర్లో దానికి బై.పి.సి. గ్రూపులో సీటు వచ్చింది. ఎం.పి.సి.లో కూడా వచ్చింది. అది మెడిసిన్ చదవాలని మా నాన్నగారి కోరిక. కాని రాధ ఒప్పుకోలేదు. "అన్ని సంవత్సరాలు చదువు మీద మనం ఖర్చు పెట్టలేం నాన్నగారూ! మేథమెటిక్స్ గ్రూపులో అయితే నెక్స్టు ఇయర్ నుంచీ ట్యూషన్స్ చెప్పుకోవచ్చు" అంది. అలాగే చేసింది కూడా.

నేను ఇంటర్లో హెచ్.ఇ.సి., డిగ్రీలో పొలిటికల్ సైన్స్, ఎం.ఏ. ఫిలాసఫీ, రాధలా ట్యూషన్స్ చెప్పటానికైనా పనికిరాని సబ్జెక్ట్ నాది. జన సామాన్యానికి ఆసక్తి లేని, నిత్య జీవితంలో పనికిరాని ఇలాంటి సబ్జక్ట్స్‌లో యూనివర్సిటీలు డిగ్రీ లెందు కిస్తాయో, డిగ్రీలిచ్చినప్పుడు ఉద్యోగాలెందుకు ఇవ్వవో నా కర్థం కాదు. అన్నట్లు నాకు పి.హెచ్.డి. కూడా వుంది. రీసెర్చి చేసినన్నాళ్ళూ అందరూ కాస్త గౌరవంగా చూసేవాళ్ళు. ఫెలోషిప్ డబ్బులు వచ్చేవి కనుక.

ఎప్పుడూ ఆలోచించే ఈ విషయాలే మళ్ళీ, మళ్ళీ ఆలోచిస్తూ బుర్ర వేడెక్కిపోతూ వుంటే ఇంట్లోకి వెళ్ళాను. పాంట్, షర్ట్ విప్పి లుంగీ కట్టుకుని పెరట్లోకి నడిచేను. నాలుగ్గదుల పూరిల్లు, వెనకాతల బావి, ఇంటి చుట్టూ ముళ్ళ కంచె.

బావి దగ్గరకి వెళ్లి కాళ్ళు కడుక్కున్నాను. చుట్టూతా చిక్కుడు పాదులు, కరివేపాకు మొక్కలు, కొత్తిమీర



మడులు. ఎలాగో మా ఇంట్లో చిక్కుడు పాదులు బాగా పెరిగాయి. కాసినన్నాళ్ళూ మా అమ్మ వాటి తోనే కూర చేస్తుంది- కూరల ఖర్చు లేకుండా.

అమ్మ భోజనానికి పిలిచింది. పీట మీద కూర్చున్నాను. కంచాల్లో అన్నం తింటే ఎలా వుంటుందో మర్చిపోయి చాలా ఏళ్ళయింది. పెరట్లో ఎప్పట్నించో వున్న బాదం చెట్టు ఆకుల్తో అమ్మ కుట్టే విస్తర్లూ, ఈ మధ్యే పెరిగిన అరటి చెట్టు ఆకులూ మమ్మల్ని రెండు పూట్లా ఆదుకుంటాయి.

మూకుట్లో మాడిపోయిన చిక్కుడుకాయ బొగ్గులు, గిన్నెలో అడుగంటిన అన్నం, అమ్మ మనసులోని నిస్పృహ వంటలోనే కాక వడ్డనలో కూడా కనిపిస్తోంది. చల్లటి చారు మీద కరివేపాకు అసహ్యంగా తేలుతోంది. నా కెందుకో ఆకలి చచ్చిపోయింది. భోజనం అయిందనిపించి లేచాను.

షర్ట్ వేసుకుని, బటన్స్ పెట్టుకుంటూ గేటు తీసుకుని బయటకి నడిచాను కాలనీ రోడ్డు దాటాక వచ్చే ఆంజనేయ స్వామి ఆలయం వైపు. కాంట్రాక్టరు రెడ్డి గారు కట్టించారది. రెడ్డిగారు గొప్ప హనుమద్భక్తులు. ఆయనంటే అందరికీ గౌరవం. నేనూ రెడ్డినే. కాని రెడ్డి రాజుల కాలంలో అయితే నా పేరు 'సూర్యారెడ్డి' అని పెట్టుకునేందుకు నేను చాలా సంతోషించేవాడినేమో కానీ ఇప్పుడు కాదు. దీని మూలంగానే నాకు ఉద్యోగాలు రాకుండా పోతున్నది. షోల్డర్ బేగ్ భుజానికే వుంచుకుని రోడ్డు కెదురుగా నిశ్శబ్దంగా వున్న ఆలయం అరుగుమీద కూర్చున్నాను. అరిస్టాటిల్ - ప్లేటో- సోక్రటీస్ ఫిలాసఫీ గూర్చి, జిడ్డు కృష్ణమూర్తి తత్వాన్ని గురించీ, జీన్ పాల్ సార్త్రె ఎగ్జిస్టెన్షియలిజం గురించీ, ఇంకా చాలా మంది ప్రతి పాదించిన చాలా ఫిలాసఫీల గురించీ నేను అనర్గళంగా మాట్లాడగలను. కానీ నా ఈ అర్హతకి వచ్చే ఉద్యోగం ఏమిటి? భూమి గుండ్రంగా వుందన్నట్లు నా ఆలోచన లన్నీ తిరిగి తిరిగి వచ్చి మళ్ళీ ఈ ఉద్యోగం అనే పాయింట్ దగ్గరే ఆగిపోతున్నాయి. చిన్న తనం నుంచీ నాతో చదువుకున్న వాళ్ళందరికీ ఉద్యోగాలు వచ్చాయి. స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్, నేషనలైజ్డ్ బ్యాంక్, ప్రైవేట్ కంపెనీ, హాస్పిటల్, ఫ్యాక్టరీ- క్లర్క్, ఆఫీసర్, లెక్చరర్, మేనేజర్, అడ్వొకేట్, ఇంజనీర్, డాక్టర్ టీచర్, అకౌంటెంట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్- రకరకాల ఉద్యోగాలు. ఈ 'ఉద్యోగం' అనే మాటకి ఎంత శక్తి వుందో నాకు ఇంకా బాగా అర్థం కాసాగింది ఆలోచించిన కొద్దీ. యూనివర్సిటీ లోంచి బయటకి వచ్చిన ప్రతి యువకుడికీ దీంతోనే విలువ వచ్చేది. కాపీ చేసి డిగ్రీ సంపాదించినా, పైరవీ చేసి ఉద్యోగం సంపాదించినా, సంస్కారం లేకపోయినా, ఉద్యోగం వుంటే చాలు యువకుడి రేటు పెళ్ళిళ్ళ మార్కెట్లో ఒక్కసారిగా పెరిగిపోతుంది. షేర్ మార్కెట్లో షేర్ల ధరల్లా అందరి చేతా గౌరవింపజేసేది ఉద్యోగం. మనిషి జీవితానికి తృప్తినీ, సంతోషాన్నీ, ఎవరి జీవితం మీద వారికి సార్వభౌమాధికారాన్ని ఇచ్చేది కూడా ఉద్యోగమే.

ఉద్యోగస్థుడు ఇంటికి రాగానే అందరూ చుట్టూతా చేరుతారు. "కాళ్ళు కడుక్కోండి" అంటుంది భార్య ప్రేమగా. "అన్నయ్యా! కాఫీ" అంటుంది చెల్లెలు ఆప్యాయంగా.

"అన్నయ్యకి టిఫెన్ పెట్టవే అలసిపోయి వచ్చాడు" అంటుంది అమ్మ ఆత్మీయంగా.

"ఇదిగో బాబా! నువ్వు ఆరోగ్యం సరిగ్గా చూసుకోవడం లేదు. రేపటి నుంచీ రోజూ హార్లిక్స్ తాగాల్సిందే" అంటారు నాన్న అభిమానం, అధికారం, కుహనా కోపం మిళితమైన స్వరంతో. ఈ ప్రేమా, ఆప్యాయతా, అభిమానం, నెలకి పదిహేను వందల నుంచి రెండు వేల పైగా ఖరీదు చేస్తాయి మరి. ఆ జీవితం ప్లాస్టిక్ తీగ లాంటిది. ఈ కృత్రిమ ఆప్యాయతలు ఆ తీగకి పూసే పూలు. ప్లాస్టిక్ పూల తీగలా బతకాలని ఎవరి కుంటుంది? కాని ఉండక తప్పడం లేదు ఎవరికీ.

హఠాత్తుగా నా దృష్టి బ్రతకడం మీదకి మళ్ళింది. నేనెందుకు బ్రతుకుతున్నాను? ముప్పై అయిదేళ్ళు వచ్చాయి. ఇన్నేళ్ళుగా నిరుద్యోగిని. ముదిరిపోయిన బ్రహ్మచారిని. ఇంట్లో వాళ్ళకి పనికిరాని వాడిని. నాకు చాకచక్యంగా మాట్లాడడం రాదు- సేల్స్ మాన్ ఉద్యోగం చేద్దామంటే. ఇన్నేళ్ళూ నాకు గవర్నమెంట్ ఉద్యోగాలు రాలేదు, ఇక ముందు రావు. ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకి నా డిగ్రీలు పనికిరావు. నాకు మోసం చేయడం కూడా రాదు వ్యాపారం చేద్దామంటే. అన్ని రకాలుగా చేతకాని వాడిని. లోకం దృష్టిలో బాధ్యత లేని వాడిని. గడచిన పదిహేనేళ్ళలాగానే రాబోయే పదిహేనేళ్ళూ గడుస్తాయి. ముసలితనం వస్తుంది. ఇంత పనికిరాని జీవితం ఎందుకు జీవించడం? మెరుపులా నాకు పరిష్కారం దొరికింది. - ఆత్మహత్య. ఈ ఊహ ఇన్నేళ్ళుగా రానందుకు ఆశ్చర్యం వేసింది. ఇన్ని కష్టాలు పడుతూ కూడా ఈ మనుష్యులు ఎందుకు బ్రతుకుతారు? ఎందుకు ప్లాస్టిక్ పూల తీగ జీవితం కోసం ఎదురు చూస్తారు? దరిద్రులు, బిచ్చగాళ్ళు, దొంగలు, వేశ్యలు, విటులు, బ్రోకర్లు, కుంటివాళ్ళు, గుడ్డి మమకారం, జీవితం అంటే వున్న ఆకర్షణలోని మోసం, దగా నాకు చటుక్కున తెలిసి వచ్చాయి. చాలా కాలం తర్వాత సంతోషం వేసింది. ఓ గొప్ప సమస్యకి సులువైన పరిష్కారం కనుగొన్నందుకు కష్టాలు పడేవాళ్ళందరినీ ఆవేశంగా అరచి, ఎలుగెత్తి పిలిచి చెప్పాలనిపించింది. 'మీ సమస్యలన్నింటికీ ఇదే పరిష్కారం' అని. 'భారత దేశంలో ఎనభై కోట్ల మంది సామూహిక ఆత్మహత్య' అనే హెడ్డింగ్ ప్రపంచంలోని అన్ని దినపత్రికల్లో ప్రింట్ అయి నా కళ్ళ ముందు కదులుతూ వెళ్ళింది. మరి చనిపోవడానికి మార్గం? ఇదొక ప్రశ్నా? ఈ పుణ్య భూమిలో ఎన్నో జీవనదులున్నాయి- దూకటానికి. మూడు సముద్రాలున్నాయి. ఇంకా పర్వత శ్రేణులున్నాయి. ఇంకా ఒళ్ళు కాల్చుకుని, ఉరి వేసుకుని, ఇంకా ఎక్కడ పడితే అక్కడ దొరికే పురుగుల మందులూ, రసాయన పదార్థాలు తినీ, రైలు క్రిందో, బస్ క్రిందో తలపెట్టీ-

అకస్మాత్తుగా నాకు భయం వేసింది. ఇంతమంది చనిపోవటానికి ఇవి సరిపోతాయా? ఇంతమంది చావాలంటే గ్రామాలు, నగరాలు దేశమంతా లంకలా దహనం చేయాలి. దేశమంతా వెలుగుతూ దీపావళి. కాని నేను? నేను ముందుగా ఆత్మహత్య చేసుకోవాలి. లేకపోతే ఉరి వేసుకోడానికి నాకు చెట్టు దొరక్కపోవచ్చు. విషం నా దాకా మిగలకపోవచ్చు. సముద్రంలో దూకడానికి 'క్యూ'లో నుంచోవాల్సి రావచ్చు. రైలు పట్టాల దగ్గర 'హౌస్ ఫుల్' బోర్డ్ పెట్టచ్చు. ఎవర్నీ పిలవకూడదు. ఎవరికీ చెప్పకూడదు. ఈ దరిద్రులూ, భ్రష్టులూ అంతా రాకముందే నేను చనిపోవాలి. దూరంగా రెండు వెలుగులు కనిపించాయి. దగ్గరౌతున్నాయి. నన్ను విముక్తుడిని చేసే దేవతలు! పరుగెత్తాను. పారిపోవాలి ఈ సమస్య నుంచి. "ఆగండి, నన్ను తీసుకుపొండి" కీచుమన్న శబ్దంతో వాహనం ఆగింది. ఏదో లోకంలోకి పోతున్నట్లున్న నాకు మనుషుల అరుపులు వినిపించాయి.

* * *

చుట్టూతా వున్న నిశ్శబ్దం, తెల్లదనం నేను హాస్పిటల్లో వున్నట్టు చెప్పాయి. నా పక్క కుర్చీలో ఖరీదైన బట్టల్లో నా వయసు యువకుడొకడు కూర్చున్నాడు. ఆతృతగా చూస్తున్నాడు. నేను కళ్ళు తెరవగానే అన్నాడు. "చూడండి, నేను వేగంగా వచ్చిన మాట నిజమే. కాని నేను బ్రేక్ వేసేలోగా మీరే కారు క్రిందకి వచ్చేసారు. దయచేసి మీ వాళ్ళు కోర్టులో కేసు వేయకుండా, పోలీస్ రిపోర్టు ఇవ్వకుండా చూడండి. మీకు పాతిక వేలు నష్టపరిహారం ఇస్తాను. అన్నట్లు మీరు అనెంప్లాయిడా? మీ బేగ్లో 'ఎంప్లాయ్మెంట్ న్యూస్' చూసాను లెండి. మీ సబ్జక్టు ఏంటో చెప్తే సూటబుల్ ఉద్యోగం చూస్తాను. నాకా పవర్ వుంది"

అతనింకా చెప్పుకుపోతున్నాడు. నా చెవి దగ్గర మధుర మంజులమైన షహనాయి వినిపించింది. రాధ పెళ్ళి కూతురుగా కనిపించింది. నా ముఖం చూసి ఏమనుకున్నాడో అతను లేస్తూ చెప్పాడు. "మీరేమీ అనుమానించనక్కరలేదు. మీ క్కాస్త కుదుట పడగానే ఆ పనే" అంటూ సెలవు తీసుకున్నాడు.

నా మనసు నిండుగా వుంది. ఇతను నాకు ఉద్యోగం ఇప్పిస్తే మంచిదే. లేకపోయినా నష్టం లేదు. నాకు ఏజ్ రిలాక్సేషన్ వస్తుంది. ఉద్యోగం వచ్చి తీరుతుంది. గది గుమ్మం వైపు చూశాను. ప్లాస్టిక్ పూలతీగ ఒకటి అలంకారంగా వేలాడుతోంది. నేను చేరబోతున్నాను ఆ ప్లాస్టిక్ పూల తీగల్లో. పరిమళం, జీవం లేకపోయినా నిత్య నూతనంగా చిరకాలం వుండే ప్లాస్టిక్ పూలతీగల శ్రేణిలో.

మనం పెద్దవాళ్ళకి పాదాలకి నమస్కారం చేయటం చిన్నతనంలోనే నేర్చుకుంటాం. కాని ఎవరికి వారు పాదాభివందనం చేసుకునే అవసరం రాదు కనుక అది నేర్చుకోము. నా పాదాలకి నేను నమస్కారం చేయాలంటే ఇప్పుడు మార్గం లేదు. ప్లాస్టిక్ పూల తీగెల్లాగే నేనూ ఇప్పుడు ఆధారం లేకుండా నిలువలేను. అద్దం ముందు సాగిల పడదామనుకున్నా మూడున్నర దశాబ్దాలు నాలో భాగమై, నా ఉద్యోగం కోసం చెప్పరిగేలా తిరిగి, ఇప్పుడు కూడా నాకు ఉద్యోగం దొరకడం కోసమే నన్ను వదలి వెళ్ళిపోయిన పాదాలు ఎక్కడున్నాయని - వందనం చేద్దామనుకున్నా కూడా!

ఖాళీగా వున్న కాళ్ళ చివరల నుంచి బలవంతానా దృష్టి మరల్చుకుని కిటికీలోంచి బైటికి సారించాను. బాధా, సంతోషమూ కలిసిన భరించలేని మధురమైన వేదన మనసుని ఆవరిస్తుంటే గట్టిగా కళ్ళు మూసుకున్నాను.

### "టూప్...టప్!"

"మీ ఊరి ఎమ్మెల్యే గొప్ప వాగ్ధాటి గలవాడా? ఏం చేశాడేమిటీ?"

"అసెంబ్లీలో మూడు మైకులు విరగ్గొట్టాడు మరి!"

—ఉజ్వల ప్రసాద్

### రోగి

డాక్టర్: "ఈ రోగి చచ్చిపోయాడు"
రోగి: "లేదు! నేనింకా బ్రతికే వున్నాను".
నర్స్: నోరు మూసుకో. డాక్టర్ కంటే ఎక్కువ తెలుసా నీకు?..

—ఎం.బి.



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours

Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ ~~14~~ Years of Savings & Service